జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 5 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 5 8 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA   http://www.prajajyothinews.com   Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

## కాంగ్రెస్ పథకాలతో
# బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి!



- రెండున్నరేళ్లలోనే పేదోడి ఇంటికళ నిజం చేశాం
- బీఆర్ఎస్ వి 100కు 100 శాతం అబద్ధాల ప్రచారం
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు జెన్నె నాగప్ప

## రోడ్డు కబ్జా ఆరోపణలు..
# అధికారులు ఏం చేస్తున్నారు?

- నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకోరా?
- దూలపల్లిలో అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం



**దూలపల్లి, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :-** దూలపల్లి డివిజన్ పరిధిలోని 154, 157 సర్వే నంబర్లలో గ్రామపంచాయతీ కాలం నాటి లేఅవుట్ రోడ్డుపై కబ్జా ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రజల రాకపోకల కోసం ఉన్న లేఅవుట్ రోడ్డుపై ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు షెడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే రోడ్డుపై బీటీ రోడ్డు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నప్పటికీ, ప్రస్తుతం రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తూ నిర్మాణాలు

## బాకీ తీర్చేదాకా..
# పోరాటమే!





**చేవెళ్ల, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలన మోసపూరిత విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా చేవెళ్లలో వంటా-వార్పు నిర్వహించారు. శంకర్‌పల్లి చౌరస్తా గుండం వద్ద మూడో రోజు జరిగిన కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డుపైనే పొయ్యిలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అధ్యక్షతన, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

## మోసపూరిత మాటలతో అధికారంలోకి
# వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు



ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాలనలో మాత్రం హామీలను పూర్తిగా విస్మరించిందని మాజీ మేయర్, బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్‌రెడ్డి విమర్శించారు. మహిళల ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని చెత్తబుట్టలో వేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వంటా-వార్పు, నిరసన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

## "పూటకో రంగు"మార్చే
# రాజకీయ ఊసరవెల్లి

చెరువు కబ్జా కోసం కండువాలు మారుస్తున్న దొంగ నేత నగ్న స్వరూపం ,కూల్చాల్సింది కబ్జాలను. నింపుతున్నది జేబులను,రెవెన్యూ అధికారి అమ్యామ్యాల నీడలో ఎగబడ్డ అక్రమ నిర్మాణాలు,పూర్తి నీటిమట్టం పరిధిలోనే దందా.లంచాల కక్కుర్తికి చెరువు బలి, హైడ్రానే బురిడీ కొట్టించిన రాజకీయ ఖాదీ ఆక్రమణ దారుడికి రక్షణ కవచంగా మారిన ఓ రెవెన్యూ అధికారి,అధికార పార్టీ కండువా కప్పుకుంటే చెరువులు సొంతమైపోతాయా?దొంగ నేత రెవెన్యూ అధికారి కుమ్మక్కుపై ఏసీబీ కన్ను,మూడు నెలలైనా ముగియని ఐవాష్ డ్రామా.గడువుల పేరు తో కాలయాపన చేస్తుండటం వెనుక మతలబేంటి?



# శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు**

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**అత్తాపూర్ ఇస్కాన్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

**వేడుకలలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీకృష్ణుడికి 1,000 కిలోల పుష్పాలతో మహా అభిషేకం నిర్వహించడంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని సుమారు 10,000 కిలోల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వృందావనం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో స్వామివారికి విశేష అలంకరణ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆస్ట్రేలియా, మాయాపూర్ నుంచి కూడా భక్తులు వేడుకలకు తరలివచ్చారు. సుమారు లక్ష మంది భక్తులకు దర్శన అవకాశం కల్పించడంతో పాటు, దాదాపు లక్ష మందికి మహా అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తుల హరినామ సంకీర్తనలు, ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణలతో అత్తాపూర్ ఇస్కాన్ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి బోధనలు స్ఫూర్తిదాయకం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ధర్మం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ఆచరించాలి**

**జేమ్మిగడ్డలో రాధాకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు**



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ధర్మాన్ని కాపాడుతూ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడి బోధనలను ఆచరించాలని సూచించారు. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జేమ్మిగడ్డ లో శ్రీ రాధాకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో రమేశ్ యాదవ్ శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాధాకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని మాజీ కార్పొరేటర్లు పేర్కొన్నారు. ధర్మం, సత్యం, న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని శ్రీకృష్ణుడి జీవితం అందిస్తుందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏటా నిర్వహించడం ద్వారా యువతలో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు.

సంఘం అభివృద్ధికి, స్థానిక ప్రజల సంక్షేమానికి తమ వంతు సహకారంఅందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వేడుకలను విజయవంతం చేసిన శ్రీ రాధాకృష్ణ యాదవ సంఘం సభ్యులను పలువురు ప్రముఖులు అభినందించారు. జైజవాన్ కాలనీ తిరుమలయ్య యాదవ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ రాధా కృష్ణ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ "బాకీ కార్డుల" పంపిణీ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, భరోసా కార్డులు అందించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , డివిజన్ అధ్యక్షులు లిలిపుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ఉమ్మడి సూరారం డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో"బాకీ కార్డులు"గడపగడపకు పంపిణీ చేస్తూ వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి మహిళా నాయకులు లావణ్య , సుభద్ర , ధనలక్ష్మి , భాగ్య , సువర్ణ మరియు రాణి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంక్షేమ పథకాలను తుంగలో తొక్కుతూ ప్రజలను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లపై చర్యలు తీసుకోవడం, వివిధ రకాల భారాలు, కమిషన్ల పేరుతో ప్రజలపై ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రభుత్వం దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తే ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అధ్యాపకుడికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**పేదరికంతోనే విద్యాభ్యాసాన్ని పూర్తి చేశా!**

**విద్యతోనే సంస్కారం గౌరవం పెరుగుతుంది**

**అవార్డు గ్రహీత డాక్టర్ సోమపంగు రమేష్**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:** విద్యతోనే సంస్కారం గౌరవం, అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, అవార్డు గ్రహీత డాక్టర్ సోమపంగు రమేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అర్థశాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ సోమపంగు రమేష్, 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్ లో నేడు శనివారం జరిగే సమావేశంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన వారికి ప్రశంసాపత్రం, శాలువా మరియు పదివేల రూపాయల నగదు బహుమతి అందజేయనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ... కళాశాల స్థాయిలో ప్రతిష్టాత్మక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక రావడం కళాశాల చరిత్రలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. కళాశాల విద్యాశాఖలో ఈ అవార్డు ఎంపికకు అనేక ప్రమాణాలు పాటిస్తారని ఉదాహరణకు విద్యార్థులు ఉత్తీర్ణత శాతం, డిగ్రీ అనంతరం వారి విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు, వారు సాధించిన విజయాలు, అవార్డు గ్రహీత రచించిన గ్రంథాలు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పత్రికల్లో ప్రచురింపబడిన వ్యాసాలు, పెటెంట్లు కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్, కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం, స్వచ్ఛభారత్ పర్యావరణ పరిరక్షణ, చెట్లను నాటించడం మరియు ఇతర బాధ్యతలు ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అవార్డు సాధించిన డాక్టర్ రమేష్ ను ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడుతూ... చిన్నతనం నుండి పేదరికంతో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని తెలియజేశారు. విద్యతోనే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలుసుకొని విద్యాభివృద్ధిలో అనేక మైలురాళ్లను అధిగమించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ సోమపంగు రమేష్ తెలియజేశారు.



# సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,**



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా స్వామీ వారి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే భక్తులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాయంకాలము స్వామివారికి అభిషేకం ఊరేగింపు, ఉట్టి కొట్టడం కార్యక్రమాలు ఉంటాయని భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే,మల్లారెడ్డి,సంతోష్, ఉల్లెమ్ బాలరాజు,నగేష్, పూస రమేష్,జయపాల్, శేఖర్ గౌడ్,హరినాథ్ రెడ్డి,భూపాల్ గౌడ్, ఆఫ్రోజ్, నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఓయూ వీసీ నివాస హాలులో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ కు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డును ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ప్రదానం చేశారు. ఉపాధ్యాయులే విజయవంతమైన జీవితానికి పునాది అని వీసీ కుమార్ అన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.నరేశ్ రెడ్డి, కామర్స్ విభాగం సీనియర్ ప్రొ.పాట్రిక్, ప్రొ.జితేందర్ కుమార్ నాయక్, ప్రొ.శేఖర్, ప్రొ.బి.శ్రీనగేష్, ప్రొ.మంగు, ప్రొ.భాగ్యవతి, డా.రవితేజ, డా.అక్తర్ అలీ, డా.ఏ.అనిత, డా.పి.సుప్రియ, మేజర్ ఎస్.కె.శివప్రసాద్, ఇట్ట ఉదయశ్రీ రెడ్డి, కోఆర్డినేటర్లు జీ.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు వీసీ కుమార్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేపాల్ విపత్తు బాధితులకు శ్రీరామానుజ సేవా ట్రస్టు అండ

**రూ.10.55 లక్షల విరాళం సేకరణ,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత.**



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** ప్రకృతి విలయంతో తీవ్ర భయానక విపత్తును ఎదుర్కొంటున్న నేపాల్ బాధితుల సహాయార్థం శ్రీరామానుజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన సహాయ కార్యక్రమానికి దాతలు మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ కార్యక్రమాని కి ఇప్పటివరకు రూ.10,55,116/ విరాళంగా జమ అయినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. సేకరించిన మొత్తాన్ని చెక్కు రూపంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా, డీఆర్‌డీఓ మాజీ చైర్మన్, ప్రధానమంత్రికి రక్షణ సలహాదారు జి. సతీష్ రెడ్డి కి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విరాళాన్ని అనంతరం నేపాల్ ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తు సమయంలో బాధితుల కోసం స్పందించి, తమ వంతు సహాయాన్ని అందించిన ప్రతి దాతకు శ్రీరామానుజ సేవా ట్రస్టు తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా. ధనుంజయశ్రీరామానుజ సేవా ట్రస్టు మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెట్‌వర్క్ డయాగ్నస్టిక్స్‌తో నిస్ట్ క్వాంటుమ్ ఓఎస్ -ను ఏఐ ప్లస్ ఆవిష్కరణ




హైదరాబాద్: ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ నిస్ట్ క్వాంటుమ్ ఓఎస్ వి1.1-ను విడుదల చేసింది, ఇది దాని గోప్యతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, అప్లికేషన్‌లు తమ పరికరాలు మరియు డేటాను ఏ విధంగా యాక్సెస్ చేస్తున్నాయో చూసేందుకు మరియు నియంత్రించేందుకు వినియోగదారులకు అధిక సామర్థ్యాన్ని అందిస్తుంది. డేటా సార్వభౌమత్వం మరియు భద్రత పట్ల నిబద్ధతలో భాగంగా, నిస్ట్ క్వాంటుమ్ ఒక కఠినమైన సార్వభౌమ డేటా సరిహద్దును అమలు చేస్తుంది, దీని ద్వారా అప్లికేషన్ డేటా ట్రాఫిక్‌లో వంద శాతం భారతదేశంలో ఉన్న స్థానిక మౌలిక సదుపాయాల ద్వారానే మళ్లించబడుతుందని నిర్ధారించబడుతుంది. ఈ పటిష్ఠమైన వ్యవస్థ, పరిధి భద్రతను నిర్ధారించేందుకు 1,000కు పైగా కనెక్షన్‌లు మరియు 172 విభిన్న గమ్యస్థాన ఐపీలలో సోర్స్ నియమాలను స్వయంచాలకంగా విశ్లేషిస్తుంది. మొత్తం డేటా ట్రాఫిక్ మరియు ఐపీ పింగ్‌లు భారతదేశ పరిధిలోనే పరిమితమై ఉంటాయి, బాహ్య ట్రాఫిక్ అనేది కేవలం అవసరమైన గూగుల్ కోర్ సేవలకు మాత్రమే పరిమితం చేయబడింది, ఇవి ప్రామాణిక ఆపరేటింగ్ సిస్టమ్ కార్యకలాపాలకు అవసరమైనవి కాబట్టి కేవలం కాలిఫోర్నియా మరియు సింగపూర్‌కు మాత్రమే మళ్లించబడతాయి.

# కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి

కొత్తూరు మండల నూతన ఎస్టీ సేల్ అధ్యక్షుడిగా జైపాల్ నాయక్



**కొత్తూర్ సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే శంకరన్న ఆదేశానుసారం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్తూరు మండల నూతన ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా జైపాల్ నాయక్,ఉపాధ్యక్షుడు వద్య నాయక్,ప్రధాన కార్యదర్శిగా పాత్లవత్ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆంగోత్ శ్రీనివాస్, కార్యదర్శిగా జరుపుల రవి, సహాయ కార్యదర్శిగా సభావాత్ లక్ష్మణ్, కోశాధికారిగా మూడవత్ మోహన్,ప్రచార కార్యదర్శిగా కొర్ర శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కెవుల్యా,లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైపాల్ నాయక్ మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,బాసు నాయక్,గోవింద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర సాయిలు,కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,కొడిచెర్ల తాండ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాము నాయక్,పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ గుప్తా,కొర్ర రవి,ప్రేమ్ నాయక్,విష్ణు నాయక్,శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 9 లక్షల విలువ చేసే హెరాయిన్ పట్టివేత

ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు

వెస్ట్ బెంగాల్ నుంచి దిగుమతి.

గ్రాము కు రూ.10 వేల చొప్పున అమ్మకాలు..

అద్దె గదిలో ఫెరాయి అమ్ముతూ పట్టుబడిన నిందితుడు.




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి): వెస్ట్ బెంగాల్ కు చెందిన అను ఎస్.కె అనే వ్యక్తి మేస్త్రి గా ఉపాధి కోసం హైదరాబాద్ కి వచ్చాడు.హైటెక్ సిటీ ప్రాంతాల్లో భవన నిర్మాణంలో పనిచేస్తున్న సందర్భంగా పరిచయమైన సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు అవసరమైన ఇరాన్ సప్లై కోసం అంగీకరించి గత ఐదు సంవత్సరాలుగా వెస్ట్ బెంగాల్లో తక్కువ ధరకు లభించే హీరోయిన్ తీసుకొని వచ్చి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు సిల్వర్ కవర్లో ఒక్కొక్క గ్రామ చొప్పున ప్యాక్ చేసి రూ.ఐదు వేల నుంచి రూ.పదివేల డిమాండ్ కనుగుణంగా అమ్మకాలు జరుపుకుంటూ ఉన్నాడు.ఈ సమాచారం అందుకున్న ఎస్టిఎఫ్ సి టీం సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి డిఎస్పి తులా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.9. లక్షల విలువ చేసే 91 గ్రాముల హెరాయిన్ ను పట్టుకున్నారు.పుప్పాలగూడ నర్సింగ్ విలేజ్ గండిపేట ప్రాంతంలో రూమును అద్దెకి తీసుకొని అమ్మకాలు హెరాయిన్ అమ్మకాలు జరుపుతుండగా ఎస్ టి ఎఫ్ టీం నిందితుడు ఇంట్లో పట్టుకున్నారు.నిందితున్ని, హెరాయిన్ ను గండిపేట ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రగతి నగర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ శ్రీనివాస్ నగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి )** సూరారం డివిజన్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో సూరారం డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొనగా, చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ తదితరుల వేషధారణల్లో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. చిన్నారులను సంప్రదాయ సంస్కృతికి చేరువ చేయడం అభినందనీయమన్నారు. వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ కు నైతిక హక్కు లేదు.!

కెసిఆర్ ప్రతిపక్ష హోదాకు రాజీనామా చేయాలి.!

పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఉక్కుల అశోక్



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి: ప్రతిపక్ష నాయకుడి హోదాలో తన బాధ్యతలను నిర్వర్తించని కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని ఉక్కుల అశోక్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉంటూ అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజాస్వామ్య బాధ్యతలను విస్మరిస్తున్న కేసీఆర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, తెలంగాణ పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డా. ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య బాధ్యతలు విస్మరించడం సరికాదు... ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అలాంటి కీలక బాధ్యతను నిర్వర్తించకుండా అసెంబ్లీకి దూరంగా ఉండడం ప్రజలు ఇచ్చిన తీర్పును, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరచడమేనని విమర్శించారు.

ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ కు నైతిక హక్కు లేదు.!...

ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించడం ప్రతి ఎమ్మెల్యే బాధ్యత అని, ఆ బాధ్యతను నిర్వర్తించలేని పరిస్థితిలో ప్రతిపక్ష నాయకుడి పదవిలో కొనసాగడానికి నైతిక హక్కు లేదని డా. ఉక్కుల అశోక్ అన్నారు. అందువల్ల, ప్రతిపక్ష నాయకుడి హోదాలో తన బాధ్యతలను నిర్వర్తించకుండా కొనసాగుతున్న కేసీఆర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్



**బోయినపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత పాఠశాల, కళాశాలలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన పాఠశాల, కళాశాల విద్యార్థులతో జంపన ప్రతాప్ సరదాగా గడిపారు. విద్యార్థులను అభినందిస్తూ, తన చిన్ననాటి జ్ఞాపకాలను, బాల్యంలోని మధురానుభూతులను వారితో పంచుకున్నారు.అనంతరం విద్యార్థుల ఉత్సాహం మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, శ్రీకృష్ణుడి వేషధారణలు ఆకట్టుకున్నాయి.

# రామంతపూర్ మెయిన్ రోడ్డు లో బి ఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా"వంటా వార్పు"





**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన"వంటా వార్పు"నిరసన కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామంతాపూర్ హబ్సిగూడ,వెంకట్ రెడ్డి నగర్ మూడు డివిషన్లవాళ్ళు నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు ?2,500, కేసీఆర్ కిట్,కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, పథకాలలో తులం బంగారం, విద్యార్థిను లకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరరావు,రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,సర్వబాబుయాదవ్, డాక్టర్ చారి,రజిత రెడ్డి కాలేరు జైనవీన్ కాలేరు వీరేందర్ సురం శంకర్,చాంద్ పాషా కొప్పు నర్సింగ్ రావు లక్ష్మి దినేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన సాయిబాబా కాలనీ నూతన సంక్షేమ సంఘం నాయకులు,



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** ఉప్పల్ డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ గత నెల లో కాలనీ సంక్షేమ ఎన్నికలు జరగగా అధ్యక్షుడిగా అంతటి బిక్షపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి గా పిఆర్ సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ ఆధ్వర్యం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి కాలనీలో గల సమస్యలను వివరించారు, స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమస్యలను త్వరలోనే కాలనీ పర్యటనకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గణేష్ నరేష్ గౌడ్, శ్రీకాంత్ యుగంధర్ రెడ్డి ఐలయ్య బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు కాదు.. ఆరు మోసపూరిత హామీలు: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ ఖానామెట్ చందా నాయక్ నగర్ తండాలో నిర్వహించిన "కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. కాంగ్రెస్ వి ఆరు మోసపూరిత హామీలు" నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లు కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు."ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల తరపున మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధపై నమ్మకాన్ని కలిగించడం అత్యంత కీలకం: ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల

**హైసియా అధ్యక్షుడు ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల**

**'ట్రస్ట్ బిఫోర్ ఇంటెలిజెన్స్' పుస్తకావిష్కరణ**







**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** కృత్రిమ మేధపై నమ్మకాన్ని కలిగించడం అత్యంత కీలకమని హైసియా అధ్యక్షుడు ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల తెలిపారు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని కార్యాచరణలోకి దిగే విషయంలో మనం కృత్రిమ మేధను ఎంత వరకు నమ్మవచ్చు అనే విషయాలను చర్చిస్తూ కొలాబెర్రీ సీఈఓ రామ్ కాటమరాజు రచించిన ట్రస్ట్ బిఫోర్ ఇంటెలిజెన్స్ పుస్తకాన్ని హైదరాబాద్‌లోని గచ్చిబౌలి టీ–హబ్లో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కొలాబెర్రీ, కైరల్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితానికి విశ్వాసం అత్యంత ప్రాథమికమైనదన్నారు.కంపెనీలు మనుషుల స్థానంలో ఏఐ ఏజెంట్లను ఎక్కువగా ప్రవేశపెడుతున్న తరుణంలో వినియోగదారుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించాల్సిన బాధ్యత కంపెనీలపైనే ఉందన్నారు.కేవలం సాంకేతికతను వినియోగదారులు అంగీకరించడమే వారి బాధ్యత కాదన్నారు.ఏఐ ఏజెంట్ల వినియోగం అనివార్యం అన్నారు.రాబోయే మూడు నుంచి ఐదేళ్లలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, బ్యాంకింగ్,అకౌంటింగ్ వంటి వివిధ రంగాలలో ప్రభుత్వాలు రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని చెప్పారు. సాంకేతికత పరిపక్వత సాధిస్తుందన్నారు.కానీ సాంకేతికత ఒక్కటే సరిపోదన్నారు. మనం కేవలం ఏఐ ఏజెంట్లను తయారు చేస్తున్నామా?, లేక ఆ ఏజెంట్లపై నమ్మకాన్ని నిర్మిస్తున్నామా? అన్నదే ఇక్కడ అసలైన ప్రశ్న అన్నారు. ఎందుకంటే, వినియోగదారులు ఆ సాంకేతికతను విశ్వసించి, ఉపయోగించకపోతే దానికి విలువ ఉండదన్నారు. అందుకే ఈ పుస్తకం ఎంతో సమయోచితమైనది, ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. ఇది ఏఐ ఏజెంట్లను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపైనే కాకుండా,ప్రజలు, వ్యాపార సంస్థలు వాటిని వాస్తవంగా స్వీకరించడానికి అవసరమైన విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఎలా పెంపొందించాలో కూడా చర్చిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రచయిత, కొలాబెర్రీ సీఈఓ రామ్ కాటమరాజు మాట్లాడుతూ... కృత్రిమ మేధ విషయంలో విశ్వసనీయత ఎంతో ముఖ్యమన్నారు. కృత్రిమ మేధ తెలివైనదా? కాదా? అనేది సంస్థలకు ఇప్పుడు ప్రశ్న కాదన్నారు. దానికి నిర్ణయాధికారం ఇచ్చి కార్యాచరణలోకి దింపేంతగా మనం దానిని విశ్వసించగలమా? లేదా? అనేదే అసలైన ప్రశ్న అన్నారు. 'ట్రస్ట్ బిఫోర్ ఇంటెలిజెన్స్' వెనుక ఉన్న మూల సూత్రం ఇదేనన్నారు. '95 శాతం కృత్రిమ మేధ ప్రయోగాత్మక ప్రాజెక్టులు ఎందుకు విఫలమవుతున్నాయి? కేవలం ఐదు శాతం మాత్రమే ఎందుకు విజయం సాధిస్తున్నాయి?' అనే అత్యంత కీలకమైన ప్రశ్నను కూడా ఈ పుస్తకం లేవనెత్తుతుందని తెలిపారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల ప్రసాద్ పెద్దిగారి, డాక్టర్ రాజేష్ దుడ్డు మధ్య 'ఏఐ ఏజెంట్స్ ఇన్ ది రియల్ వరల్డ్: ఫ్రమ్ రీజనింగ్ టు యాక్షన్' పేరిట జరిగిన ముఖాముఖి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రశ్నను కూడా ప్యానెల్ ప్రస్తావించింది. ఈ కార్యక్రమం సాధారణ సాంకేతిక సదస్సులా కాకుండా, ప్రస్తుతం వాణిజ్య సంస్థలు ఎదుర్కొంటున్న ఏఐకి ఎంతవరకు స్వయంప్రతిపత్తి ఇవ్వాలి? అలా ఇవ్వడానికి ముందుగా ఎలాంటి నమ్మకం, నిబంధనలు ఏర్పడాలి? అనే అంశం చుట్టూ సాగిన ఒక నాయకత్వ మేధోమథనంగా రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో కొలాబెర్రీ ఎండీ, కైరల్ సహ వ్యవస్థాపకులు రామమోహన్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ నగర్ డివిజన్‌లోని చెరుకుపల్లి కాలనీ, పాపయ్య నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెరుకుపల్లి కాలనీలో వంశీకృష్ణ యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు అనంతరం శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లోనూ స్థానిక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడాలని, సంస్కృతి సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ దైవభక్తి మార్గంలో నడవాలని సూచించారు..
అదేవిధంగా శ్రీకృష్ణుడి రూపంలో వేషధారణ ధరించిన బాలలతో పాటు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు,ఎంవీ రావు, జెపి కుమార్, కిషోర్,సురేష్ మరియు పాపయ్య నగర్ కమిటీ సభ్యులు రంగనాథ్, వెంకట్ రావు శ్రీనివాస్ రావు, తిరుమల రాజ్, గాజుల శ్రీనివాస్ లతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి


కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి దుండిగల్ సర్కిల్ 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్స్,డి.పోచంపల్లికి చెందిన పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక వివిధ సమస్యలను ఎదుర్కొంటు వారు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి సంప్రదించగా,ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.అనంతరం శుక్రవారం బొంగునూరి కిషోర్ రెడ్డి ఆయన కార్యాలయం నందు లబ్ధిదారులు గశీడిమైస్సమ్మ అబ్దుల్ రెహమాన్ డి.పోచంపల్లి ఉమాకాంత్ కి (పంతులు) వారి చేతుల మీదగా సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింహా రెడ్డి, గంట శివారెడ్డి, లింగం గౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణ, మహేష్,టీమ్ బికెర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారి అనికేత్ సందడి

**. శ్రీకృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్న 6.5 ఏళ్ల బాలుడు**

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలోని తన నివాసంలో చిన్నారి పి. అనికేత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కేవలం 6.5 సంవత్సరాల వయసున్న అనికేత్, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించి అందరినీ ఆకట్టుకున్నాడు.శ్రీకృష్ణుడి వేషధారణలో బైక్‌పై సందడి చేస్తూ 'కలియుగ కృష్ణుడు'గా దర్శనమిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అనంతరం ఉయ్యాలలో విహరిస్తూ చిన్నారి చేసిన సందడి కుటుంబ సభ్యులు, స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా అనికేత్ చేసిన ఈ ప్రత్యేక ప్రదర్శనతో ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.చిన్నారి కృష్ణుడి వేషధారణను చూసిన కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందిస్తూ ఆశీర్వదించారు.





# ఉప్పల్ మిని శిల్పారామం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** ఉప్పల్ మినీ శిల్పారామం లో శ్రీ కృష్ణష్టామి సందర్భంగా శుక్రవారం మాయ డాన్స్ అకాడమీ గురువు భావన గౌరీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి , అలరిపు, గణపతి తాళం, శృంగార పురందేశ్వరి, మాతే మలయధ్వజ, విషమకార కణ్ణన్, వృందావని వేణు అంశాలను భావన గౌరీ, ఐరా, యాషిక, తన్వి, రుహాణి, కృతిక,తుల్జా, ఇందిరా, సుభద్ర, కృష్ణ, దివ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి?

**ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు.. ప్రజలకు నరకం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1000 రోజుల పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో యూకే సినీప్లెక్స్ వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై రోడ్డుపై వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు.ఒకవైపు హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చివేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు 22–ఏ నిషేధిత జాబితా పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను సైతం నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అర్హతలు లేకున్నా "అభినయ హెల్త్ కేర్ సెంటర్ "

**నిర్వాహకుడు కడవేరు రామకృష్ణ పై కేసు నమోదు**

**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:**
ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్న నకిలీ వైద్యుడిపై నమోదు చేసిన ఉప్పల్ పోలీస్ లు వైద్య అర్హతలు, ప్రభుత్వ అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్న వ్యక్తి కడవేరు రామకృష్ణ పై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాంధీనగర్‌లోని "అభినయ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ "లో నకిలీ వైద్యుడు చికిత్సలు అందిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి సెప్టెంబర్ 3న అందిన విశ్వసనీయ సమాచారంతో ఉప్పల్ పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి,వైద్య సిబ్బంది తో కలిసి గాంధీనగర్‌లోని సంబంధిత క్లినిక్‌పై తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడ కె. రామకృష్ణ అనే వ్యక్తి ఎలాంటి చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే వైద్యుడిగా వ్యవహరిస్తూ ప్రజలకు చికిత్స అందిస్తున్నాడు. ఆయన వద్ద నుంచి వైద్య వృత్తి నిర్వహించడానికి అవసరమైన ఎటువంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా తనిఖీల్లో క్లినిక్‌లో రోగులకు చికిత్స అందించేందుకు ఉపయోగిస్తున్న పలు వైద్య సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు,అర్హతలు లేకుండా వైద్య సేవలు అందించడం ద్వారా అమాయక ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు



# ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలి


**కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన ప్రజలకు నిరాశే మిగిలింది**

**మహిళలు, వృద్ధులు, పేదలపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసం చేసింది**

**బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై మైలార్దేవుపల్లిలో వంటా వార్పుతో బీఆర్ఎస్ నాయకులు నిరసన**

**పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లిలోని దుర్గా నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్ పథకం అమలు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, రఘు యాదవ్, ముఖ్యంగా, రాము యాదవ్,మోహన్ రావు,కొనమోల శ్రీనివాస్,రాజేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ వివిధ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా ఆరోపణలు.. అధికారులు ఏం చేస్తున్నారు?

**నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకోరా?**

**దూలపల్లిలో అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**

**దూలపల్లి, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :-** దూలపల్లి డివిజన్ పరిధిలోని 154, 157 సర్వే నంబర్లలో గ్రామపంచాయతీ కాలం నాటి లేఅవుట్ రోడ్డుపై కబ్జా ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రజల రాకపోకల కోసం ఉన్న లేఅవుట్ రోడ్డుపై ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు షెడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే రోడ్డుపై బీటీ రోడ్డు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నప్పటికీ, ప్రస్తుతం రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తూ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇంత బహిరంగంగా నిర్మాణ పనులు జరుగుతున్నా సంబంధిత మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి రాలేదా? లేక తెలిసినా పట్టించుకోవడం లేదా? అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**

ఒకవైపు ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు చెబుతుండగా.. మరోవైపు ప్రజలకు ఉపయోగపడే రహదారిపై ఆక్రమణ ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిర్మాణాలు పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, నిర్మాణాలు జరుగుతున్న సమయంలోనే అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు ప్రభుత్వ స్థలమా? లేఅవుట్లో చూపిన రహదారేనా? నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**నిర్మాణాలు పూర్తయ్యే వరకు మౌనమేనా?**

రోడ్డు ఆక్రమణ జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు స్పందించకపోతే.. ఆక్రమణదారులకు పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తున్నట్టేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి రోడ్డు హద్దులను నిర్ధారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణం లేదా రోడ్డు ఆక్రమణగా తేలితే నిర్మాణాలను నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు



తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజా రహదారిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే.. ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాలి.

# బాకీ తీర్చేదాకా.. పోరాటమే!

**మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**చేవెళ్లలో బిఆర్ఎస్ వంటా- వార్పుతో నిరసన**







**చేవెళ్ల, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలన మోసపూరిత విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా చేవెళ్లలో వంటా-వార్పు నిర్వహించారు. శంకర్‌పల్లి చౌరస్తా గుండం వద్ద మూడో రోజు జరిగిన కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డుపైనే పొయ్యిలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అధ్యక్షతన, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

**ఓట్లు అడిగితే బాకీ చెల్లించాలి**

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కరికి రూ.82 వేల బకాయి ఉందని ఆరోపించారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీని విస్మరించారని విమర్శించారు. ఆడ బిడ్డలకు తులం బంగారం ఇచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, 18 ఏళ్లు నిండిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీల హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. పెన్షన్ దారులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మైకు పట్టుకుంటే కెసిఆర్ పై ఏడిప్పే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో తుంగలు తొక్కిన రేవంత్ రెడ్డి పాలన చేతకాక ఎప్పుడు మైకు పట్టుకున్న ప్రతిసారి కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం మానేసి కాలాక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు.

**బాకీ కార్డుల పంపిణీ**

ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల బకాయిలను వివరిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'బాకీ కార్డులు' పంపిణీ చేస్తున్నామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడానికే పరిమితమైందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం నాయకులు రోడ్డు మీద భోజనాలు చేసి నిరసన తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో నియోజక వర్గ మాజీ ఇన్చార్జి దేశమోళ్ల ఆంజనేయులు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు విజయ ఆర్య క్షత్రియ, మహిళా నాయకురాలు,పెద్దోళ్ల సుజాత మాజీ సర్పంచ్ (రామన్న గూడెం), తలారం సర్పంచ్ లక్ష్మి ప్రసన్న శేఖర్,మహిళా కౌన్సిలర్స్ కూర్వ మంగమ్మ మల్లేష్ ,డప్పు సువర్ణ చందు, కౌన్సిలర్ మల్లేష్, తలారి స్వాతి యాదయ్య, దండు లత సత్యం, పెద్దోళ్ల విజయలక్ష్మి, నత్తి లావణ్య కృష్ణ రెడ్డి, రాధిక మల్లేష్, మల్గారి విజయ భాస్కర్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, మిట్ట వెంకట రంగారెడ్డి, మల్లారెడ్డి, బ్యాగరి సుదర్శన్, పూలపల్లి పృథ్వీ, రఘు, నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఉరడి రాంప్రసాద్, చాకలి గూడెం పాండు, ఉరడి నర్సింలు, మాధవ్ రెడ్డి, మాణిక్య రెడ్డి, రవికుమార్, మొహమ్మద్ జహెద్, సర్పంచ్ నరహరి రెడ్డి, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరీ శివారెడ్డి, పెద్దోళ్ల గోపాల్, ఆలూరు మాజీ సర్పంచ్ నర్సింలు, కసిరె వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, బ్యాగరి నర్సింలు, చాకలి కృష్ణ, తోట చంద్ర శేఖర్ బాలు, ముకుందం గౌడ్, రామకృష్ణ రెడ్డి, పెద్దోళ్ల శ్రీనివాస్, ఉద్యమకారుడు శేరీ రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ రామకృష్ణ, గడ్డమీది శేఖర్, పార్టీ నాయకులు, మహిళలు, వృద్ధులు,

వికలాంగులు బారి ఎత్తున పాల్గొన్నారు

# నెహ్రూ నగర్‌లో మంచినీటి పైపులైన్ పనులను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** రామంతపూర్ డివిజన్ నెహ్రూ నగర్ ప్రాంత ప్రజలకు మెరుగైన మంచినీటి సరఫరా అందించాలనే లక్ష్యం తో చేపడుతున్న పైపులైన్ పనుల పురోగతిని మహమ్మద్ రఫీక్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందితో మాట్లాడి పనులు నాణ్యతతో,వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా అందించాలని సూచించారు.ప్రజల సమస్యలపై నిరంతర పర్యవేక్షణ సమస్య పరిష్కారమే లక్ష్యం,ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వం మహమ్మద్ రఫీక్.ఈ కార్యక్రమం లో వాటర్ సిబ్బంది కేబుల్ అశోక్ వరలక్ష్మి లావణ్య రెడ్డి,ఆదినారాయణ ఎం.డి నయీమ్ ఎం,డి,షకీల్,స్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**చేవెళ్ల సిఐ కట్ట నరేందర్ రెడ్డి**






**చేవెళ్ల, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని సీఐ కట్టా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి సూచించారు. శుక్రవారం అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలకు అవసరమైన అనుమతులు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశుభ్రత, విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రవీందర్ నాయక్, విజయ్ వనం శిరీష, బేగరి శిరీష, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**రాధే రాధే,హరే కృష్ణ నామస్మరణతో మార్మోగిన ఇస్కాన్ ఆలయం**

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 04.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లోని శ్రీ రాధా గోపీనాథ్ మందిర్ హరికృష్ణ సంగీత్ ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం 'హరే కృష్ణ.. హరే కృష్ణ' నామస్మరణతో మార్మోగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.క్యూలైన్లను క్రమబద్ధీకరించి భక్తులు సులభంగా శ్రీకృష్ణుడు, జగన్నాథ స్వామివారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టారు. తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచారు.

**పోలీసుల పటిష్ట బందోబస్తు..**

జన్మాష్టమి వేడుకల నేపథ్యంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు సుమారు 200 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉండి భద్రతను పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీసుల సమర్థవంతమైన సేవలతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి కమిషనరేట్ పోలీసులకు స్థానికులు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జన్మాష్టమి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వాలంటీర్లు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# నూతన వధూవరులు ఆశీర్వాదించిన మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



శ్వేత గార్డెన్ బి హెచ్ ఇ ఎల్ నందు జరిగిన మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ వాస్తవ్యులు పెసరు లత సుధాకర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో మేడిపల్లి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ వేడుకల్లో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ చారీ, రవీందర్ చారీ, హరిందర్ యాదవ్, నారాయణ రెడ్డి, నరేందర్, భాస్కర్, రఘునందన్, శివరాం తిరుపతి, పవర్, చిరంజీవి పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మైలార్దేవుపల్లిలో 2 రోజుల క్రితం జరిగిన హత్య కేసును చేదించిన పోలీసులు

**ముగ్గురు నిందితులు మహ్మద్, జావేద్,మహ్మద్ అబ్దుల్,షేక్ అరెస్ట్**

**నిందితుల వద్ద నుండి యాక్టివా బైక్,3 సెల్ ఫోన్లు, 3 కత్తులు,2 పెప్పర్ స్ప్రే స్వాధీనం**

**హత్య కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ జావిద్ పై 180 కేసులు**

**హత్య కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులకు డిసిపి శ్రీనివాస్ రివార్డులు అందజేశారు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** గత రెండు రోజుల క్రితం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అలీ నగర్‌లో జరిగిన హత్య కేసును మైలార్దేవుపల్లి పోలీసులు చేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి యాక్టివా బైకు, హత్యకు ఉపయోగించిన కత్తులు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ రెండవ తేదీ బుధవారం రాత్రి సమయంలో మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అలీనగర్లో ఒక హత్య జరిగిందని సమాచారం రావడంతో అక్కడికి మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు వెళ్లి విచారించగా వచ్చే జరిగిన వ్యక్తి మహమ్మద్ అబ్దుల్ హౌస్గా గుర్తించారు విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా హైదరాబాద్ పాతబస్తీ బండ్లగూడ జాంగీరాబాద్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ జావిద్ అతని స్నేహితులు మహమ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరీఫ్ లను పోలీసులకు వీరిపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ జావిద్ మృతుడు మహమ్మద్ అబ్దుల్ హౌస్ తన తమ్ముడు సాజిత్ మృతికి కారణమని అనుమానిస్తూ గత కొంతకాలంగా అతనిపై కక్ష పెంచుకున్నాడు అంతేకాకుండా మృతుడు తనను తన తమ్ముడిని స్నేహితులను బెదిరిస్తూ ఎగతాళి చేస్తుండడంతో అతనిని హత్య చేయాలని నిర్ణయించుకొని దానిని అమలు చేయుటకు మిగతా ఇద్దరు నేరస్తులతో కలిసి పథకం రూపొందించుకొని ప్లాన్ వేశాడు ప్లాన్ ప్రకారం సెప్టెంబర్ రెండవ తేదీ బుధవారం అర్ధరాత్రి మహమ్మద్ అబ్దుల్ రౌఫ్ ఆటోలో వెళుతుండగా ముగ్గురు నిందితులు మహమ్మద్ జావిద్, మహమ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరిఫ్ అతనిని అడ్డగించి కళ్ళల్లో పెప్పర్ స్ప్రే ఉపయోగించి కత్తులతో దాడి చేశారు ఈ దాడిలో తీవ్ర గాయాల పాలైన మహమ్మద్ అబ్దుల్ రౌఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అక్క అనంతరం నిందితులు అక్కడి నుండి పరారై రక్తపు మరకలున్న దుస్తువులు కత్తులు పెప్పర్స్ బాటిల్ను పల్లె చెరువు సమీపంలోని చెట్లపొదల్లో పడేసి వెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో కర్ణాటకలోనే బసవ కళ్యాణ్ కు యాక్టివ్ బైక్ (టూ 12 జుశ 2265) పై పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు నిందితులను ఆరంఘర్ సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడు మహమ్మద్ జావిద్ వద్ద నుండి యాక్టివా బైక్, మృతుడికి చెందిన మొబైల్ ఫోన్ తో పాటు నిందితుల నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా నేరానికి ఉపయోగించిన మూడు కత్తులు, రెండు పెప్పర్స్ పే బాటిళ్లు, నిందితులు ధరించిన బట్టలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మహమ్మద్ జావిద్ పై హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలలో, కర్ణాటకలో మొత్తం 180 కేసులో ఉన్నట్లు గుర్తించామని అదేవిధంగా మహమ్మద్ అబ్దుల్లా పై ఒక కేసు, షేక్ అరిఫ్ పై మూడు కేసులు ఉన్నట్లు తేలిందన్నారు.

ఈ హత్య కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్, కానిస్టేబుల్లు విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్, వంశీకృష్ణలకు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ నగదు రివార్డులను అందించి అభినందించారు.

# సూపర్ లేటివ్ లివింగ్ ఫ్లాగ్ షిప్ స్టోర్ ను ప్రారంభించిన మంత్రి దుద్దిరాల శ్రీధర్ బాబు

**-72000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ పూర్తిస్థాయి గృహ అలంకరణ లైఫ్ స్టైల్స్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** స్టాన్లీ లైఫ్ స్టైల్స్ లిమిటెడ్ , హైదరాబాద లో తమ మొదటి ఫ్లాగ్ షిప్ స్టోర్ స్టాన్లీ సూపర్ లేటివ్ లివింగ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూ నికేషన్స్, పరిశ్రమలు ఢ వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇప్పటివరకు కంపెనీ చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక రిటైల్ కాన్సెప్టుగా నిలుస్తుంది. ఇంటికి అవసరమైన ఉత్పత్తులు, సేవలు, డిజైన్ నిపుణుల కోసం వేరువేరు సంస్థల ను సంప్రదించడానికి బదులుగా పూర్తిస్థాయి జీవనశైలి పరిష్కారాలను ఒకే చోట పొందాలని సంపన్న వర్గాల గృహ యజమానులు కోరుకుంటున్న నేపథ్యంలో ఫర్నిచర్, కిచెన్ లు, వార్డు రోబోలు, లైటింగ్, డేకార్, ఆర్ట్ ఇష్టమైన డిజన్ నైపుణ్యాన్ని ఒకే చోట లీనమయ్యే వాతావరణంలో స్టాన్లీ సూపర్ లేటివ్ లివింగ్ ఫార్మాట్ కింద కంపెనీ యొక్క మొట్టమొదటి ఫ్లాగ్ షిప్ డెస్టినేషన్ ను ఇప్పటి వరకు దాని అత్యంత ప్రతిష్టాత్మక మైన రిటైల్ కాన్సెప్ట్ను పరిచయం చేసింది అని అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 లో 72009 చెదరపు అడుగుల విస్తీర్ణంల ఆరు అంతస్తుల లో విస్తరించి ఉన్న ఈ ఫ్లాక్ షిప్ స్టోర్ స్టాన్లీ లైఫ్ స్టైల్ ఉంది. సాంప్రదాయ ఫర్నిచర్ షోరూం కు భిన్నంగా రూపొందించబడిన స్టాన్లీ సూపర్ లేటివ్ లివింగ్ ఫర్నిచర్ కిచెన్ లు, వార్డు రోబోలు, లైటింగ్, డేకార్ ఆర్ట్ యాక్సెసరీలు ఒకే నమ్మకమైన భాగస్వామి సహాయంతో తమ ఇంటి పూర్తి అవసరాలను తెలుసుకొని తమ కనుగుణంగా ఇంటిని తీర్చిదిద్దేందుకు ఇది వీలు కల్పిస్తుంది. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విలాసవంతమైన నివాస మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ నగరం ఆవిర్భవిస్తున్న తీరును స్టాన్లీ లైఫ్ స్టైల్ హైదరాబాదులో ప్రారంభించాలని నిర్ణయం ప్రతిబింబిస్తుంది. టెక్నాలజీ ఫార్మా సూటికల్స్, హెల్త్ కేర్ వ్యవస్థాపక రంగంలో వృద్ధి కారణంగా హైదరాబాదులో ప్రీమియం నివాసాలు విశాలమైన ఇల్లాలు ఆలోచనత్మకంగా రూపొందించిన నివాస స్థలాలకు డిమాండు పెరుగుతుంది. ఈ సందర్భంగా స్టాన్లీ లైఫ్ స్టైల్ లిమిటెడ్ చైర్మన్ వ్యవస్థాపకుడు సునీల్ సురేష్ మాట్లాడుతూ... మా మొట్ట మొదటి స్టాన్లీ లైఫ్ స్టైల్ స్టోర్ ప్రారంభం స్టాన్లీ లైఫ్ స్టైల్స్ ప్రయాణంలో ఒక కీలకమైన మైలురాయి ని సూచిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా మేము నైపుణ్యం సృజనాత్మకత, వినియోగదారులక విశ్వాసాన్ని పునాదులుగా చేసుకుని బ్రాండ్ ను నిర్మించాము. అంతర్జాతీయ మార్కెట్లలోకి అడుగు పెట్టాలని మా లక్ష్యాలకు పునాది వేయడానికి స్టాన్లీ సూపర్ లేటివ్ మాకు వీలు కల్పిస్తుందని భావిస్తున్నాము అని అన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 04 ( ప్రజాజ్యోతి):** వనస్థలిపురంలోని నారాయణ ఈ-టెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాల వనస్థలిపురం శాఖలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో అలరించారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకృష్ణుని బాల్య జీవితంలోని వివిధ ఘట్టాలను విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనల ద్వారా చక్కగా ప్రదర్శించారు. బాలకృష్ణుడి అల్లరి, గోపికలతో కృష్ణుడి లీలలు తదితర ఘట్టాలను చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పాఠశాల ఏజీఎం హేమాంబర్ అన్నారు. విద్యార్థులకు పండుగల విశిష్టతను తెలియజేయడంతో పాటు, వాటి వెనుక ఉన్న సాంస్కృతిక, నైతిక విలువలను వివరించడం ద్వారా చిన్నారుల్లో మంచి ఆలోచనా విధానాన్ని పెంపొందించవచ్చన్నారు. చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకృష్ణుడి జీవితం విద్యార్థులకు ఎన్నో విలువలను నేర్పుతుందని అన్నారు. ధర్మం, కర్తవ్యనిష్ఠ, స్నేహం, ధైర్యం వంటి గొప్ప లక్షణాలను శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చన్నారు. చిన్నారులు కృష్ణుడు, రాధ వేషధారణలో పాల్గొని ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే పాఠశాల లక్ష్యమని అన్నారు. జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థులను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. పండుగల ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియజేయడం ద్వారా మన సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ రవి ప్రసాద్, ఈ చామ్స్ ఆర్ అండ్ డి హెడ్ మహేశ్వరి, ఈ ఛామ్స్ కోఆర్డినేటర్ గాయత్రి,ఈ ఛామ్స్ వైస్ ప్రిన్సిపాల్ సుమ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కృష్ణుడు--రాధ వేషధారణలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# కుంకుమ పూజలో పాల్గొన్న ముద్దం నర్సింహా యాదవ్

. కనకదుర్గమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి మార్కెట్ సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ గణపతి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన భక్తి కార్యక్రమాలను వీక్షించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో మక్కాల సత్యనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మదినగూడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మిరియాల ప్రీతం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మదినగూడ డివిజన్ పరిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలను పురస్కరించుకొని శ్రీకృష్ణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి పులి అమృత గౌడ్,అర్చకులు ఎం నాగేశ్వర శాస్త్రి,ఆలయ కమిటీ సభ్యులు చింటూ,సన్నీ, త్రిలోచన్, జమీర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: అల్వాల్ సీఐ ప్రశాంత్





**అల్వాల్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** రానున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అల్వాల్ సీఐ ప్రశాంత్ గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం ఓల్డ్ అల్వాల్‌లోని వీబీఆర్ గార్డెన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగంలో నిబంధనలు పాటించాలని, అర్ధరాత్రి తర్వాత శబ్ద కాలుష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి యూత్ అసోసియేషన్ తమకు కేటాయించిన ప్రాంతంలో శాంతిభద్రతలకు కట్టుబడి, ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సైలు రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణతో పాటు వివిధ కాలనీలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ ప్రజలకే ఉపయోగపడాలి: తుడిమెళ్ల మల్లికార్జున్

కౌకూర్ మోడల్ మార్కెట్‌లో 9వ రోజు ధర్నా



**అల్వాల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం భవనాన్ని వినియోగించాలని డిమాండ్ చేస్తూ 9వ రోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, స్థానికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. మోడల్ మార్కెట్ భవనాన్ని వార్డు కార్యాలయం, పల్లెదవాఖాన, గ్రంథాలయం, యువత కోసం వ్యాయామశాల తదితర ప్రజా సేవలకు కేటాయించాలని యువత డిమాండ్ చేశారు. “మోడల్ మార్కెట్ ప్రజల కోసం – – ఎక్సైజ్ స్టేషన్ కోసం కాదు” అంటూ నినాదాలు చేస్తూ, ఎక్సైజ్ స్టేషన్ కేటాయింపును వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా సేవలకు వినియోగించాలని తుడిమెళ్ల మల్లికార్జున్ కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం కొనసాగుతున్న ఈ పోరాటానికి స్థానిక ప్రజలు, యువత మరింతగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనీష్, ఆరిఫ్, మనోహర్, సోహైల్, కరీం, సాహిల్, ప్రవీణ్, రవి, ప్రసాద్, రాజ్‌కుమార్, శుభం, మనోజ్, రవి తేజ, ఉదయ్, యూసుఫ్, మిరాజ్ తదితర యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

యోగేశ్వర విజయతేతే రామ్!'.. మారుమోగిన కృష్ణ నామస్మరణ

భక్తి.. నృత్యం.. ఉట్టి సంబరం.. కృష్ణాష్టమి కోలాహలం





**కొత్తూరు సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** యోగేశ్వర విజయతేతే రామ్! కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, శుక్రవారం కొత్తూరు పురపాలికలోని శ్రీ శివ మారుతి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు స్వాధ్యాయ పరివార్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణుని శోభాయాత్రలో చిన్నారులు రాధ, గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. శోభాయాత్ర అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉట్టి కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఊటీ కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు, శ్రీ కృష్ణ శోభయాత్ర , ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్వాధ్యాయ పరివార్ వారు మాట్లాడుతూ యోగేశ్వర విజయతేతే రామ్! కానరాని, తెలియరాని, అందజాలని వాడు, సంపూర్ణ భక్తికి మాత్రమే లభ్యమయ్యేవాడు శ్రీకృష్ణ భగవంతుడు అని స్వాధ్యాయ పరివార్ వారు కొనియాడారు. శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఎనిమిదవ అవతారమే శ్రీకృష్ణావతారమని, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం అవతరించి భగవద్గీత ద్వారా మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు కృష్ణుడని అన్నారు. చిలిపి బాలునిగా, గోవుల కాపరిగా, గీతా ప్రబోధకునిగా కృష్ణుని రూపం అందరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ వారానికి ఒక గంట దైవచింతనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జట్ల సుదర్శన్ గౌడ్ నాగరాజు చారి, విష్ణు చారి, బాబూలాల్, బి అంజయ్య, ఎం అంజయ్య, ప్రేమ్ కుమార్, ఎం. రాజు, విష్ణు కుమార్ గౌడ్, కృష్ణ, ఎం సురేందర్, జె సతీశ్ మార్, శివకుమార్ చారి, తేజేశ్వర్, అఖిలేష్ గౌడ్, శ్రీశైలం అప్ప, బాలరాజ్, సాయి, నాందు, తిను, సుదర్శన్ చారి, తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పుల నుండి బయటపడేందుకు చైన్ స్నాచింగ్

20 గంటల్లోనే చేధించిన మేడిపల్లి పోలీసులు



**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** అప్పుల బాధ నుండి బయటపడేందుకు వేర్వేరు ప్రాంతాల్లో పరిచయమైన స్నేహితులు ఇద్దరు చైన్ స్నాచింగ్ కు పాల్పడి పోలీసులకు దొరికిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్ కుమార్ శుక్రవారం మేడిపల్లి పీఎస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి ప్రాంతానికి చెందిన వీవీఎస్వీ ప్రసాద్ (39) వృత్తి రీత్యా క్యాబ్ డ్రైవర్ గా పని చెస్తూ చెంగిచెర్ల లో నివాసం ఉంటున్నారు. అతని స్నేహితుడు వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన అజ్మీరా వెంకటేష్ (24) ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరు ఇద్దరు గతంలో తమతమ స్నేహితుల నుండి పెద్ద మొత్తంలో అప్పులు తీసుకున్నారు. అ అప్పుల బాద నుండి బయటపడేందుకు గాను బంగారు ఆభరణాలు ధరించి ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్ లకు పాల్పడాలని పథకం రూపొందించారు. ఇందులో భాగంగా ఒఎన్ఎన్ యాప్ ద్వారా ఒక ద్విచక్ర వాహనాన్ని బుక్ చేసుకోని ఉప్పల్, పోచారం, చెంగిచెర్ల ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యంగా రెక్కి నిర్వహించారు అందులో భాగంగానే ఈ నెల 2 న సాయంత్రం 8:20 గంటల సమయంలో చెంగిచెర్ల అర్టీసీ కాలనీకి చెందిన చల్ల భారతి చేర్యాల నుండి వచ్చి తన నివాసానికి వెళ్తుండగా అజ్మీర వెంకటేష్ వెనుక నుండి వచ్చి అమే మెడలోని మూడు తులాల బంగారు పూస్తేల తాడును లాక్కోగా అప్పటికే ద్వి చక్ర వాహనంపై వేచి ఉన్న ప్రసాద్ తో కలిసి చెంగిచెర్ల వైపు పారిపోయారు. అనంతరం భాదితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అవకాశం ఉన్న అన్ని సాంకేతిక ఆధారాలతో పాటు,సీసీ టీవి పూటేజి ఆదరంగా మల్కాజిగిరి కమిషనర్ సుమతి,ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్ ల పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడిన పోలీసులు కేవలం 20 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుండి 3 తులాల బంగారు పుస్తేల తాడు,ద్విచక్ర వాహనం 1,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఏసీపీ రివార్డ్ తో సత్కరించారు. ఈ సమావేశంలో మేడిపల్లి డీఎస్ఐ శ్రీనివాస్, యాకయ్య,నర్సింగ్ రావు, తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెప్తారు

పీర్జాదిగూడ లో వంట వార్పు లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి (ప్రజా జ్యోతి)** :ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాలనలో మాత్రం హామీలను పూర్తిగా విస్మరించిందని మాజీ మేయర్, బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్‌రెడ్డి విమర్శించారు. మహిళల ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని చెత్తబుట్టలో వేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వంటా–వార్పు, నిరసన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఎప్పుడు అందిస్తారని నిలదీశారు. మహిళలకు స్కూటీలు అందిస్తామన్న వాగ్దానం కూడా అమలుకు నోచుకోలేదని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చేస్తున్న పనులకు ఎలాంటి పొంతన లేదన్నారు. ఓట్ల కోసం హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ఆరోపించారు. “తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని వారు గుర్తుపెట్టుకున్నారు. అమలు కాని ప్రతి పథకాన్ని, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలు లెక్కపెడుతున్నారు. కాంగ్రెస్ దగా పాలనకు ప్రజలే సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారు” అని జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికీ, ప్రతి వీధికీ తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి, రఘుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్‌ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్‌గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్‌రెడ్డి, వీరమళ్ళ జగన్నాథం, శశిధర్‌రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్‌నాయక్, పాశం నరేందర్‌రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణరెడ్డి, అమర్‌పటేల్, తిరుమలేష్, మధు, జమీర్, కిరణ్‌గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, ప్రవీణ్‌రెడ్డి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, సరస్వతి, కళ్యాణి, లావణ్య, రాజేశ్వరి, లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటేదాన్ లోని హర్ష్ బేకరీ బిస్కెట్ కంపెనీలో జరిగిన చోరీ కేసును చేయించిన పోలీసులు

చోరీకి పాల్పడింది కంపెనీలో పనిచేసిన మాజీ ఉద్యోగా గుర్తింపు, అరెస్ట్

నిందితుడి వద్ద నుండి 24.49 లక్షల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)** గత ఐదు రోజుల క్రితం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఉన్న హర్ష బేకరీస్ కంపెనీలో జరిగిన చోరీ కేసును మైలార్దేవుపల్లి పోలీసులు ఛేదించారు. నిందితుడు అనిల్ నాగరావును అరెస్ట్ చేసే నిందితుడు వద్ద నుండి 25.49 లక్షల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 31వ తేదీ సోమవారం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఉన్న హర్ష బేకర్స్ బిస్కెట్ కంపెనీలో చోరీ జరిగిందని ఫిర్యాదు రావడంతో ఘటన స్థలానికి వెళ్లి చోరీ జరిగిన ప్రాంతాన్ని దర్యాప్తు చేసి అక్కడ ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించడం జరిగింది అన్నారు. మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన అనిల్ నాగోరావు కాంప్లె గత కొంతకాలంగా బతుకుదెరువు కొరకు పహడడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలపల్లి శ్రీరామ్ కాలనీలో నివాసం ఉంటూ గతంలో కాటేదాన్ పారిశ్రామిక వాడలోని హర్ష కంపెనీలో ఉద్యోగ పని చేసి మానేశాడు. కంపెనీలో డబ్బులు ఎక్కడ ఉంటాయని తెలుసుకొని గత నెల 31వ తేదీన కంపెనీ వెనుక భాగము నుండి కంపెనీ లోకి చొరబడి సీసీ కెమెరాల నుండి సైరన్ వచ్చే వైర్లను కత్తిరించి కంపెనీలోకి ప్రవేశించి ఆఫీసులో ఉన్న అల్మారి, లాకర్ను పగలగొట్టి అందులో ఉన్న 25 లక్షల నగదును ఎత్తుకెళ్లాడు అయితే కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కంపెనీ ఉన్న సిసి కెమెరాలు సాంకేతిక ఆధారాలు ఆధారంగా నిందితుడు గతంలో కంపెనీలో పనిచేసిన మాజీ ఉద్యోగి అనిల్ నాగరావు కుంబ్లేగా గుర్తించి అతని అరెస్టు చేసి అతని వద్ద నుండి 24.49 లక్షల నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అన్నారు. ఈ చోరీ కేసులో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, కానిస్టేబుల్లు ముక్తార్, గోవర్ధన్, చైతన్య, రాజారావు, శ్రీకాంత్ లకు రాజేంద్రనగర్ డిసిపి నగదు రివార్డు అందజేసి అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో చంద్రాయన గుట్ట ఏసిపి సుధాకర్, మైలార్దేవుపల్లి సిఐ శ్రీనివాస్,డిఐ మహమ్మద్ మోక్షుద్ అలీ,ఎస్ఐ విశ్వనాథ్, డిఎస్ఐ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ లోని ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఎంతో భక్తి శ్రద్దల మధ్య వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుమల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, కొమురయ్యలు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణుడి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. సకల సంపదాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న అమరేందర్ రెడ్డి, విజయ్, జిత్తు సింగ్, జయానాథ్ రెడ్డి, రాజు పైలాన్, శశికాంత్ శర్మ, విజయ రాథోడ్, బాలకృష్ణ, కిట్టు, సాయికుమార్, వెంకటరెడ్డి,మసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండమాలజీ విభాగం వారికి అనౌన్స్మెంట్ మైక్ ను అందించిన బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్

ప్రజా సేవలో మరో ముందడుగు

**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:**



ఎండమాలజీ విభాగం వారి కోరిక మేరకు బస్తీలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా చేరవేయడానికి అనౌన్స్‌మెంట్ మైక్‌ను అందజేసిన బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు,

ఈ పర్యటనలో భాగంగా మోడల్ మార్కెట్‌ను సందర్శించిన సందర్భంగా మార్కెట్ మొత్తం వ్యర్థాలతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి,వెంటనే అధికారులతో మాట్లాడి తక్షణమేపరిశుభ్రత కార్యక్రమం చేపట్టి మార్కెట్‌ను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించడం జరిగింది. బస్తీల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా నిరంతరం కృషి చేస్తున్న బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్

ప్రజా అవసరాలకు స్పందిస్తూ

ప్రజల కోసం ముందుంటూ పరిశుభ్రత,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు

# దైవాలగూడలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

భజనలతో మార్మోగిన గ్రామం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

ముఖ్య అతిథిగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య





**షాబాద్ సెప్టెంబర్ 4 ( ప్రజాజ్యోతి )**దైవాలగూడ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభజ శ్రీ వెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో భజనలు నిర్వహించగా, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం పల్లె సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, మాట్లాడుతూ… గ్రామ ప్రజలు అందరు భక్తి బావాన్ని కలిగి ఉండాలని ఆ శ్రీకృష్ణుని ఆశీశులు అందరికి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తూర్పాటి రఘురాం, మాజీ వార్డు సభ్యులు కడమంచి జంగయ్య, కడమంచి సత్యనారాయణ, తూర్పాటి అంజయ్య, తూర్పాటి శివరాములు, సుబ్బయ్య, శంకరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.. బీఆర్ఎస్ ధర్నా

**అల్వాల్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓల్డ్ అల్వాల్ లేబర్ అడ్డా వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ముందుగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్, శోభన్ బాబు, మోసిన్ తదితరులు వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని



ఆరోపించారు. పేదింటి ఆడపడుచులకు ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిపిందని విమర్శించారు. సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,



మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నందికంటి శ్రీధర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శరణ్ గిరి, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలి

**కరీంనగర్‌లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో రాష్ట్ర 4వ మహాసభలు**

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** కరీంనగర్‌లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా శుక్రవారం రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రం పెద్ద జెండా వద్ద ఏఐటీయూసీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. బీఓసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, భూ పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతరాజు నరసింహ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణలో ఏఐటీయూసీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. కార్మికులు, కర్షకులు, పేదలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి గొంతుకగా ఏఐటీయూసీ నిలుస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏఐటీయూసీని మరింత బలోపేతం చేయాల్సిన



అవసరం ఉందన్నారు. కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కార్మిక ఉద్యమాలకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి. మహాసభల విజయవంతానికి మండలంలోని అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి నాయకులు కోరారు. కార్యక్రమంలో బీఓసీ మండల అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి దవుల రాములు, కోశాధికారి మంగళపల్లి రవి, వీణ, యాదగిరి, బాల్రెడ్డి, సువర్ణ, వీరేష్‌తో పాటు భూ పోరాట కమిటీ వివిధ సెక్షన్ల ఇన్‌చార్జీలు, సెక్షన్ లీడర్లు, జనసేవాదళ్ కమాండర్లు, బీఓసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా సమాఖ్య నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే గద్దె దింపడం ఖాయం: కొప్పుల మహేష్ రెడ్డి

**నంచర్లలో బీఆర్ఎస్ భారీ నిరసన సభ -- మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజలే ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నంచర్ల చౌరస్తాలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిగి నుంచి భారీ ర్యాలీగా నంచర్లకు చేరుకున్న మహేష్ రెడ్డికి గండీడ్, మహమ్మదాబాద్ ప్రాంతాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు రూ.4,000, వితంతువులకు రూ.6,000 పెన్షన్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, మహిళా విద్యార్థులకు స్కూటీలు, కల్యాణలక్ష్మితో



పాటు తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందన్నారు. ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అంతమందికి పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించిన ఆయన, మహాలక్ష్మి పథకం, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని ఆరోపించారు.



ప్రజా పాలన పేరుతో రాష్ట్ర సంపదను దోచుకోవడం తప్ప ప్రజల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయబోమని కొప్పుల మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గండీడ్, మహమ్మదబాద్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):** శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా గోకాఫస్లాబాద్ లో 25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న బీ.సీ. రెసిడెన్షియల్ పాఠశాల, దౌల్తాబాద్ మండల కేంద్రంలో 4.80 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న జూనియర్ కళాశాల పనులను క్షేత్రస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిశీలించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రికి గోకాపస్లాబాద్ హెలిపాడ్ వద్ద ... జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, డిఐజి చందన దీప్తి, ఇన్చార్జ్ ఎస్పి పారితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. బీ.సీ. రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల పనులను పరిశీలించే క్రమంలో నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యవంతంగా పటిష్టంగా పనులను చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతన సాంకేతికతను వినియోగించుకొని సౌకర్యమైన వసతులతో నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ముందుగా హెలిపాడ్ వద్ద ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో ముఖ్యమంత్రి ఫోటోలు దిగారు. అనంతరం జూనియర్ కళాశాల, హనుమాన్ దేవాలయం వద్ద గుమికూడిన ప్రజలను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా కలిసి పలకరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతితులు, అధికారులు ఉన్నారు.





# సీతారామచంద్రస్వామి గుడి పునర్నిర్మాణానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

**సర్పంచ్ పావని చెన్నయ్య, గ్రామస్తులు**



**షాబాద్ సెప్టెంబర్ 4 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి గుడి పునర్నిర్మానం కార్యక్రమం శనివారం రోజున ఉదయం 9"గంటలకు "బాలాలయం" ప్రారంభం తదుపరి స్వామివారి విగ్రహాలను తరలింపు చేయుట కార్యక్రమం కలదు, ఇట్టి పునర్నిర్మాణ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని మనవి గ్రామస్తులు. దేవాదాయశాఖ ఈఓ శ్రీనివాస్ శర్మ గ్రామ సర్పంచ్ తోపుగొండ పావని, చెన్నయ్య మరియు ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు.

# శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకల్లో పిఎస్సి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినంను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ విలేజ్ లో గల శ్రీ మల్లన్న దేవాలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి జన్మదినం వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమిపై అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులకుతాజ మాజీ కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు కృష్ణాష్టమి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. కృష్ణ జన్మాష్టమి హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం అని. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని కూడా పిలుస్తారు అని పిఎసి గాంధీ తెలియచేశారు. శ్రీకృష్ణుని ఆశీర్వాదం, కృప కటాక్షం ఎల్లవేళలో ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, ఐలేష్ యాదవ్, కిట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామములో కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణ లో శిల్పారామం బృందావనం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను నిర్వహించారు. మిత్రాంగం హైదరాబాద్ మహారాష్ట్ర అసోసియేషన్ అంబరీష్ లాహంకార్ గారి నేతృత్వంలో డోల్ తాషా డ్రమ్స్, డాక్టర్ శ్రావ్య మానస శిష్య బృందం చిన్ని చిన్ని కృష్ణులు మరియు గోపికలతో కోలాటం చేస్తూ, మధ్య ప్రదేశ్ రాజేంద్ర సింగ్ బృందం బారెడి నృత్య ప్రదర్శనలు చేస్తూ శిల్పారామం మెయిన్ లాన్ నుండి బృందావనం వరకు ఊరేగింపు నిర్వహించారు. తరువాత బృందావనం లో కోలాటం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. శిల్పారామం బృందావనం రంగు రంగు పూలతో , లైట్స్ తో అలంకరించారు. సందర్శకులు ఎంతో ఉత్సహం తో పాల్గొన్నారు.

# కేసారంలో విషాదం.. ఒకే రోజు ముగ్గురి మృతి

**మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య.. ఒక్కొక్కరికి రూ.5 వేల ఆర్థిక సాయం**



**మోమిన్ పెట్. సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్‌వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామంలో ఒకే రోజు ముగ్గురు మృతి చెందడంతో విషాదచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మృతుల కుటుంబాలను పరామర్శించి తన వంతు సాయంగా ముగ్గరి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.15,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన సర్పంచ్ కిష్టయ్య, ఆపద సమయంలో గ్రామ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. సర్పంచ్ చేసిన ఆర్థిక సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కాంగ్రెస్ పథకాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి!

**రెండున్నరేళ్లలోనే పేదోడి ఇంటికళ నిజం చేశాం**
**బీఆర్ఎస్ ది 100కు 100 శాతం అబద్ధాల ప్రచారం**
**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు జెన్నె నాగప్ప**





**తాండూరు, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో బీఆర్ఎస్ నాయకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు నాగప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి లు గుర్తు చేశారు. శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజకుమార్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాల పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపించిందని, పేదల ఇళ్ల విషయంలో అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని రాజ్‌కుమార్ విమర్శించారు. "అల్లుడు, బిడ్డ ఏ గదిలో పడుకుంటారు?" అంటూ పేదల ఇళ్ల నిర్మాణంపై గత పాలకులు చేసిన వ్యాఖ్యలు వారి ఆలోచనా విధానాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. పేదవాడికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ఆత్మగౌరవంతో సొంత ఇంటిలో జీవించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు న్నామని చెప్పారు. కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మారుమూల పల్లెలకు రాకపోకలు సులభతరం చేసేందుకు లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రజలు అత్యవసర సమయాల్లో, విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాల కోసం మండల కేంద్రాలకు చేరుకునేలా రహదారి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని రాజ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారం 100కు 100 శాతం అబద్ధాలేనని ఘాటుగా విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో బీఆర్ఎస్ నాయకులు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజల్లో తమకు ఆదరణ తగ్గిపోతుందనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు అవకాశాలు, గ్రామీణ మౌలిక వసతుల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదర్శంగా నిలిపిమని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రతిపక్షాలు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

రానున్న ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరించి, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం తో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ఈ సమావేశంలో రాంపూర్ మీది తాండ సర్పంచ్ వెంకట్ రెడ్డి, చిట్టి ఘనపూర్ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ భాస్కర్ రెడ్డి, జగదీశ్వర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురువే జ్ఞాన దీప్తి.. ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో కవితా నివాళి

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ రచించిన 'గురువు' కవిత**

**పరిగి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఉపాధ్యాయ లోకానికి ఆదర్శప్రాయుడైన రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ ఈ సందర్భంగా మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తోటి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన రచించిన 'గురువు' కవిత ద్వారా గురువు గొప్పతనం, విద్యార్థుల జీవితాల్లో వారి పాత్ర, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలను హృద్యంగా వివరించారు. గురువులు జ్ఞానానికి ప్రతీకలని, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే మహోన్నత శిల్పులని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలకు వందనం చేస్తూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అర్థవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

గురువు ... కవిత

చిరు చిరు నవ్వులతో చిరు జ్యోతులు వెలిగించడానికి వెలిగే చిరు జ్ఞాన జ్యోతి ఏ గురువు.....
చిన్నారి పొన్నారి బాలబాలికల మనసును వెలిగించడానికి నిరంతరం కృషి చేసే మహానీయుడే గురువు.... సమాజంలో అంధకారాన్ని రూపుమాపడానికి జ్ఞాన జ్యోతి వెలిగించే మహానుభావుడే గురువు...
కలం బలం నేర్పించి గెలుపు బాట వేసి సమాజం పునాదులను దృఢంగా నిర్మించి ఓర్పుకి నేర్పుకు నిజమైన నిదర్శనం... గురువు..
జీవిత పోరాటంలో నిలబడే ధైర్యపు మాటలతో.. భావి భారత పౌరులను తయారు చేసే జ్ఞాన జ్యోతి ఏ గురువు...
చిరు చిరు నవ్వులతో....
అజ్ఞాన చీకట్లో పాల ద్రోలే భాస్కరులే గురువులు... ....
క్రమశిక్షణతో చదువును నేర్పే మార్గదర్శకులు గురువులు....
చిరు చిరు నవ్వులతో
చిరు జ్ఞాన జ్యోతులు వెలిగించడానికి బడిలో పిల్లల తో పిల్లవానిగా ... గ్రామంలో పెద్దలతో పెద్దవానిగా.. సమాజానికి ఆదర్శవంతునిగా... పాఠశాలను అభివృద్ధి పరచుటలో పునాదిరాయిగా మారే గురువులందరికీ ధన్యవాదములు.... విద్యార్థినీ విద్యార్థులను ఆత్మీయునిగా ఆదరిస్తూ... అణగారిన ఆప్తులకు ఆశాదీపంగా నిలుస్తూ... రేపటి ప్రపంచాన్ని నేడు దర్శిస్తూ... విద్యా సుగంధాన్ని వ్యవహరింపజేస్తూ.. నిరంతరం శ్రమిస్తున్న గురువులందరికీ.... వందనాలు....



.....గేయం రచన
ఎండి ఉస్మాన్ అలీ
ప్రధానోపాధ్యాయులు
ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్
మండలం పరిగి, జిల్లా వికారాబాద్
బహుజన సాహిత్య అకాడమీ
డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత
ఫోన్ నెంబర్. 9505529155

# ముదిరాజ్ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక కొర్వి కృష్ణస్వామి: కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగిలో ఘనంగా కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు -- విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే**





**పరిగి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు, సంఘ సంస్కర్త, పత్రికా సంపాదకులు, హైదరాబాద్ మాజీ మేయర్ దివంగత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు సందర్భంగా పరిగి పట్టణంలో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ సామాజిక న్యాయం, విద్యా ప్రగతి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ముదిరాజ్ సమాజాన్ని సంఘటితం చేసి ఆత్మగౌరవం కల్పించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల అనిల్ రెడ్డి, పరిగి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ రావు, మాజీ జెడ్పీటీసీ, కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మెహమూద్ అలీ, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహిర్ అలీ, రవికుమార్, మీడిగడ్డ శ్రీనివాస్, ఆనం నరేందర్, యువ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి దంపతులు

**శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు**



**పరిగి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పరిగి పట్టణంలోని 8వ వార్డులో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, వారి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, భక్తుల రద్దీ నెలకొంది.

# కొడంగల్‌లో ఆయిల్‌పామ్ సాగుకు జోరు


**నాందాపూర్‌లో 201.94 ఎకరాల్లో మెగా ప్లాంటేషన్**
**68 మంది రైతులకు 1,154 మొక్కలు**






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి):** కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ఇందులో భాగంగా బొమ్మరస్పేట్ మండలం నాందాపూర్ గ్రామంలో శుక్రవారం మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 68 మంది రైతులకు చెందిన 201.94 ఎకరాల్లో 1,154 ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ సురేంద్ర మోహన్, ఉద్యాన శాఖ సంచాలకురాలు యాస్మిన్ భాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యత, దీర్ఘకాలిక ప్రయోజనాలు, సాగులో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం, ఉద్యాన శాఖ, సంబంధిత సంస్థల సహకారంతో నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనాలను ఇతర రైతులకు వివరించి, మరింత మంది రైతులను ఈ సాగువైపు ప్రోత్సహించాలని కోరారు. రాబోయే రోజుల్లో అధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ తోటలు ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రైతుల భాగస్వామ్యంతో నాందాపూర్‌లో చేపట్టిన ఈ కార్యక్రమం కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు మరింత ఊతమివ్వనుందని అధికారులు పేర్కొన్నారు. "రైతుల అభివృద్ధి – ఆయిల్‌పామ్ సాగు విస్తరణ –సుస్థిర ఆదాయమే లక్ష్యం" అనే లక్ష్యంతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి కమల, కొడంగల్ మండల ఉద్యానవన అధికారి సురేంద్రనాథ్, ఈకో పామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రాము, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు, కంపెనీ సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ లక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రాములు గౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గోపిక శ్రీకృష్ణుడు వేషధారణలు



**బంట్వారం 4 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల పరిధిలోని యాచారం గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, నక్కలి స్రవంతిక, రిత్విక్, సంప్రదాయ దుస్తులు అలంకరించుకొని శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు,

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**బంట్వారం 4 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయ ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చిన్నారులు యువత మహిళలు పెద్దలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణ నామస్మరణ భజనలు కీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఇది ప్రజా ప్రభుత్వం కాదు " దగా ప్రభుత్వం" శంకర్ పల్లి మండల బి.ఆర్.ఎస్ నేతల విమర్శలు...



**కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై నిరసన 3 వ రోజు ఇంద్రారెడ్డి**

**ప్రధాన చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున మహిళలతో వంట వార్పు కార్యక్రమం...**

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 04.( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండల కేంద్రంలోనీ ఇంద్రారెడ్డి ప్రధాన చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున మహిళలతో కలిసి శంకర్ పల్లి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు (సొసైటీ చైర్మన్) బద్దం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనపై పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం ఇంద్రారెడ్డి ప్రధాన చౌరస్తా వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 200 పింఛను నుండి 2000 రూపాలకు పెంచిన ఘనత బీ.ఆర్.ఎస్ పార్టీ కేసీఆర్ గారిది అని గుర్తు చేశారు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2000 రూ. పింఛన్ 4000 కి పెంచుతామని అబద్ధపు అమలు కానీ హామీలు ఇవ్వడం సిగ్గు చేటు అని ఆయన ఎద్దేవ చేశారు. మండల బి.ఆర్.ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు (సొసైటీ చైర్మన్) బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యంగా మహిళలు, వికలాంగుల సమస్యలను అజెండాగా చేసుకుని హామీల అమలుపై నిలదీసారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ముఖ్యంగా మహిళలకు నెలకు ?2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు మరియు ?500 లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, కేసీఆర్ కిట్లను నిలిపివేయడం, బతుకమ్మ చీరల పంపిణీ ఆపేయడం ద్వారా చేనేత కార్మికుల పొట్ట గొట్టారని, ఇది ప్రజా ప్రభుత్వం కాదు, "దగా ప్రభుత్వం" అని విమర్శించారు.

బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ ధర్మాన్న గారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల స్వర్గం.. వెయ్యి రోజుల నరకం"ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు దాటినా ఒక్క ప్రధాన హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని ,బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ ధర్మాన్న గారి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి, వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపించారు అని ఆయన ధ్వజం ఎత్తారు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు విషయం లో మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ నెరవేరలేదని, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. అభివృద్ధి శూన్యం, అప్పుల భారం వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ. 4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని, కానీ రాష్ట్రంలో ఎలాంటి కొత్త మౌలిక సదుపాయాలు లేదా ప్రాజెక్టులు నిర్మించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిబ్బన్లు కట్ చేస్తూ కాలం గడుపుతోందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎంతో కష్టపడి నిర్మించిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెడితే.. శాంతిభద్రతల క్షీణత, విద్యా వ్యవస్థ (గురుకులాలు) బలహీనపడటం, హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూల్చడం వంటి చర్యలతో వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాల చిన్న నర్సింలు , బిఆర్ఎస్ సినియర్ నాయకులు వాసుదేవ్ కన్నా , మాజీ



మార్కెట్ కమిటి చైర్మన్ మాణిక్ రేడ్డి , సర్పంచ్ లు రాఘవేందర్ రేడ్డి , ఇంద్రాసేనా రెడ్డి, మధోల్ల మల్లికార్జున్,ఎరుకల శేకర్, ప్రభు గౌడ్, కౌన్సిలర్ లు భానురు కృష్ణ, విజయ్ కుమార్ , మహేందర్ రేడ్డి , ప్రశాంత్ , మాజి కౌన్సిలర్ లు గండేటి శ్రీనాథ్ గౌడ్, మాజి సర్పంచ్ లు బిసోల శ్రీధర్, దోసాడా నరసింహారెడ్డి, శ్రీనివాస్ రేడ్డి, మాజీ ఎంపిటిసి బద్దం సురేందర్ రేడ్డి, అడ్వకేట్ ఉపేందర్ రేడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు బద్దం శ్రీదేవి, ధనలక్ష్మి, బి ఆర్ ఎస్ పార్టి సినియర్ నాయకులు, యుత్ నాయకులు , మైనారిటీ నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

**టిపియూఎస్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**





**శంకర్ పల్లి: సెప్టెంబర్ 04.( ప్రజా జ్యోతి )**శంకరపల్లి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గురు వందనం" కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల టిపియూఎస్ శంకర్‌పల్లి మండల శాఖ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో నందు, పాతశాల సహాయకులు (గణితం), జెడ్పిహెచ్ఎస్ పర్వేద, సుధాకర్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్, ఎంపీపీఎస్ పొద్దటూరు, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్జిటి, ఎంపీపీఎస్ మోకిల లను తపస్ రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, హనుమంతు రావు సన్మానం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయమైనవని టిపియూఎస్ మండల శాఖ పేర్కొంది. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా భావితరాల నిర్మాణానికి బాధ్యతగా స్వీకరించి, ఎందరో విద్యార్థుల జీవితాల్లో స్ఫూర్తిని నింపుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించడం అభినందనీయమని తెలిపింది. "నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులు" అనే లక్ష్యంతో విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ మరింత అద్భుతమైన సేవలు అందించాలని, నవ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని మండల శాఖ ఆకాంక్షించింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందుకు గాను మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ శంకర్‌పల్లి అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బసవరాజు, జిల్లా సాంస్కృతిక బాధ్యులు జంగయ్య , కవ్వగూడెం శ్రీను, రాజేందర్, హరిశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో అనాథ యువతి వివాహం

**వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**





**తలకొండపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన యువతి వివాహం దాతల సహకారంతో అంగరంగ వైభవంగా జరిగింది.మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ పూజ వివాహం ఖమ్మం జిల్లాకు చెందిన నరేందర్ తో శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా జరిగింది.ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారికి పెళ్లి కానుకగా రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.అనాథ ఆడపిల్ల వివాహానికి పెళ్లి మండపాన్ని ఉచితంగా అందించడంతో పాటు విందు భోజన ఏర్పాట్లకు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహకారం అందించారు.అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాను శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేలు,మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ.10 వేలు,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా రూ.5,516 విరాళాలు అందించారు.వివాహ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.అనంతరం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో,శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సర్పంచ్లు,వీరేశలింగం,బిక్షపతి,మాజీ సర్పంచులు రమేష్ యాదవ్,రఘుపతి,నాయకులు అవంచ నరసింహారెడ్డి,డిగ్రీ కృష్ణ, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 20 గంటల్లోనే నిందితులను పట్టుకున్న పోలీసులు





**ఉప్పల్,సెప్టెంబర్4,(ప్రజాజ్యోతి):**చెంగిచెర్ల, శాంతివనంలో బంగారు గొలుసును లాక్కున్న ఇద్దరు దొంగలను మేడిపల్లి పోలీసులు (మల్కాజిగిరి కమిషనరేట్) ఘటన జరిగిన 20 గంటల్లోనే వేగంగా పట్టుకున్నారు. నిందితులు: కంగల వి.వి.ఎస్.వి. ప్రసాద్ (39),అజ్మీరా వెంకటేష్ (24) స్వాధీనం చేసుకున్నవి: 3 తులాల బంగారు పుస్తెలతాడు 1 మోటార్ సైకిల్ డ 2 మొబైల్ ఫోన్లు,వేగవంతమైన చర్యలు, సీసీటీవీ మ్యాపింగ్ సాంకేతిక నిఘా (టెక్నికల్ ఇంటలిజెన్స్) సత్ఫలితాలను ఇచ్చాయి. పౌరుల భద్రత కోసం నిరంతర నిఘా

# స్కూల్ బస్సు ఢీకొని మహిళ మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 04 (ప్రజాజ్యోతి):** స్కూటీని స్కూల్ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఇంజాపూర్‌కు చెందిన అడది భాగ్యలత అలియాస్ వాణి (32) ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తోంది. ఆమె భర్త సురేందర్ (40), ఇద్దరు కుమార్తెలు దాక్షాయని (2), భవిజ్ఞ (1)తో కలిసి గురువారం సాయంత్రం స్కూటీ (టీఎస్ 07 హెచ్ 3694)పై ఇంజాపూర్ నుంచి బీఎన్‌రెడ్డినగర్‌కు బయలుదేరారు.లైఫ్‌కేర్ ఆస్పత్రి సమీపంలోకి రాగానే వెనుక నుంచి వస్తున్న మాంచెస్టర్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు (టీఎస్ 07 యు 7698) వారి స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో భాగ్యలతపై నుంచి బస్సు చక్రాలు వెళ్లడంతో తీవ్ర రక్తగాయాలయ్యాయి. భర్త, ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులను కుటుంబ సభ్యులు తొలుత లైఫ్‌కేర్ ఆస్పత్రికి, అనంతరం కామినేని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 1.10 గంటలకు భాగ్యలత మృతి చెందింది.మృతురాలి తండ్రి నర్సన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ రవిబాబు పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించడం జరిగిందని ఎస్సై నాగరాజు తెలిపారు.

# ఉప్పల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ లో బిక్కుమల్లా అంజయ్య గుప్తా నివాసంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.**





**ఉప్పల్,సెప్టెంబర్4,(ప్రజాజ్యోతి):**ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి బిక్కుమల్ల అంజయ్య గుప్తా వాసంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరయ్యారు, ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా బిక్కు మల్ల రమేష్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ఈగ ఆంజనేయులు,మోహన్ లింగంపల్లి రామకృష్ణ,జనగాం రామకృష్ణ,అనిల్, తదితరులు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

**ఫిర్యాదుపై స్పందించిన కంటోన్మెంట్ అధికారులు.. జైకా లైన్ శుభ్రపరిచిన సిబ్బంది**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** రసూల్‌పురా వార్డు నంబర్ 2 పరిధిలోని ఇంద్రమ్మనగర్ నారాయణ జోపిడీ సంఘం, రామాలయం ఎదురుగా గత వారం రోజులుగా డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జైకా లైన్ డ్రైనేజీ బ్లాక్ కావడంతో మురుగునీరు నిలిచిపోయి ప్రజలకు అసౌకర్యం కలుగుతున్న విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యపై కంటోన్మెంట్ సీఈఓ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చవాన్, దఫేదార్ రాము తదితర అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించారు. శుక్రవారం కంటోన్మెంట్ సిబ్బంది గల్పర్ యంత్రాన్ని పంపించి జైకా లైన్‌ను శుభ్రపరిచారు. దీంతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది.పనులు జరుగుతున్న తీరును మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. సమస్యపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టిన కంటోన్మెంట్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేష్, శ్యామ్, సురేష్, రాజు, పాండు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మేర కుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నాడు మేర కుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మేర సంఘం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్నేళ్లుగా ఎన్నో ఆటంకాలతో పరిష్కారం కాని ఎన్నికల సమస్యను సభ్యుల సహకార, సమన్వయంతో ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగింది. అధ్యక్షుడిగా కీర్తి రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా శీలం కోటి రవి, గౌరవ అధ్యక్షులు గా కరాటే కృష్ణ, కోశాధికారిగా సింగు విష్ణు, జాయింట్ సెక్రెటరీ మరియు అధికార ప్రతినిధి గా మునగాల రాము గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం , వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ గార్ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, జోన్లు, పట్టణాల నుంచి మేర సంఘాల మాజీ, ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు, మేధావులు, పెద్దలు పాల్గొన్నారు.

అనంతరం చైర్మన్ సంఘ వెంకట రాజ్యం మాట్లాడుతూ సమన్వయంతో జాతిని ఏకం చేసేవాడే, వివాదాలకు దూరంగా ఉండేవాడే నిజమైన నాయకుడని అన్నారు.

అనంతరం మేర సంగం లో పరిస్కారం కానీ అనేక సమస్యల పై చర్చించడం జరిగింది. ఉప్పల్ భగాయత్‌లో వివిధ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో మేర ఆత్మగౌరవ భవన నిర్మాణంపైనా, అలాగే వివిధ కుల కార్పొరేషన్లకు చైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపైనా సమావేశంలో చర్చించారు.



# షాబాద్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నాగర్ గూడ శ్రీకృష్ణ దేవాలయముకు పోటెత్తిన భక్తులు

చిన్నారులతో ఉట్టి కొట్టే మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ నిర్వాహ కులు శ్రీనివాస్ గౌడ్

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్

ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక శోభ





**షాబాద్ మండల్ సెప్టెంబర్04** షాబాద్ మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని వివిధ శ్రీకృష్ణ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు శ్రీకృష్ణుడికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ శ్రీకృష్ణ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలను మార్మోగించారు. నాగర్ గూడలో శ్రీనివాస్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో అలంకరించి ఆలయాలకు తీసుకురావడంతో వేడుకలు మరింత సందడిగా సాగాయి. ఈ సందర్భంగా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

# తెలంగాణ మేర కుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నాడు మేర కుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మేర సంఘం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్నేళ్లుగా ఎన్నో ఆటంకాలతో పరిష్కారం కాని ఎన్నికల సమస్యను సభ్యుల సహకార, సమన్వయంతో ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగింది. అధ్యక్షుడిగా కీర్తి రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా శీలం కోటి రవి, గౌరవ అధ్యక్షులు గా కరాటే కృష్ణ, కోశాధికారిగా సింగు విష్ణు, జాయింట్ సెక్రెటరీ మరియు అధికార ప్రతినిధి గా మునగాల రాము గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజం , వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ గార్ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, జోన్లు, పట్టణాల నుంచి మేర సంఘాల మాజీ, ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు, మేధావులు, పెద్దలు పాల్గొన్నారు.



అనంతరం చైర్మన్ సంఘ వెంకట రాజ్యం మాట్లాడుతూ సమన్వయంతో జాతిని ఏకం చేసేవాడే, వివాదాలకు దూరంగా ఉండేవాడే నిజమైన నాయకుడని అన్నారు. అనంతరం మేర సంగం లో పరిస్కారం కానీ అనేక సమస్యల పై చర్చించడం జరిగింది. ఉప్పల్ భగాయత్‌లో వివిధ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో మేర ఆత్మగౌరవ భవన నిర్మాణంపైనా, అలాగే వివిధ కుల కార్పొరేషన్లకు చైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపైనా సమావేశంలో చర్చించారు.

# యెన్కెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ వేషధారణలో అలరించిన చిన్నారులు

అంగన్‌వాడీ టీచర్ అరుణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

**మొయినాబాద్ : సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రత్యేకంగా అలంకరించి చిన్నారులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు పౌరాణిక ప్రాధాన్యతను వివరించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు కిరీటాలు, నెమలి పింఛాలు, ఆభరణాలు ధరించి వేణువులతో సందడి చేశారు. చిన్నారుల ముద్దుముద్దు వేషధారణలు, ఆటపాటలు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బందిని అలరించాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ అరుణారెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, ఉత్సాహం, సామాజిక చైతన్యం పెంపొందుతాయని అన్నారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో అంగన్‌వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# హస్తినాపురం డివిజన్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాల అందజేత



**అబ్దుల్లాపూర్మెట్ సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)** హస్తినాపురం డివిజన్ సుభాష్ చంద్రబోస్ కాలనీ కమిటీ హాల్ లో శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్ ), మహాజన సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పి) ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ప్రధాన కార్యదర్శి డి ప్రకాష్ అధ్యక్షతన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేసినట్లు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ఇన్చార్జి బత్తిన సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తిష్ట వేసి ఉన్న దీర్ఘకాల సమస్యలపై ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులుగా ఆకుపోగు సునీల్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా హుస్సేన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అయ్యప్ప స్వామి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సుమన్ మాదిగ, ఎంఎస్పి ఉపాధ్యక్షులుగా మౌలాలి మాదిగ, గోవర్ధన్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మంద నాగన్న మాదిగ, అడివయ్య రాజు, హుస్సేన్, ప్రవీణ్ కుమార్, శ్రీను, రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 04.( ప్రజా జ్యోతి )** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ లో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబు చేసి భక్తిలో మురిసిపోయారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి ఎంతో ఇష్టమైన వెన్న, అటుకులు, సున్ని ఉండలు, ఆవు పాలను నైవేద్యంగా గ్రామస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శివా యాదవ్, వెంకటేష్ కాముని కంతల, పోచయ్య, ఎన్.బి. వెంకటేశ్వర్లు, ఈ. వెంకటేశం, మహేష్ యాదవ్, కేశం శ్రీను, కాసాల మల్లేష్, పరశురాం, ప్రవీణ్, మల్లేశం, ఎంబి. తిరుపతి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు ఇప్పలపల్లిలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ



**తలకొండపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో కల్వకుర్తికి వెళ్లే మార్గంలో ఉన్న శిథిలావస్థకు చేరిన హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు,దాతలు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ పునర్నిర్మాణ వివరాలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రూ.50 వేలు విరాళంగా ప్రకటించారు. అలాగే మండలంలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి విజేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.1,00,116 విరాళం అందజేశారు. గ్రామంలో హనుమాన్ ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించేందుకు కమిటీ ప్రణాళికలు రూపొందిస్తోందని,దాతల సహకారంతో త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ట చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తొండలపల్లి శ్రీధర్ రెడ్డి,ఎం.వెంకట్ రెడ్డి,టి.ప్రశాంత్ రెడ్డి,పి.మధుసూదన్ రెడ్డి,ఈ.శివగౌడ్,ఎస్.రాజశేఖర్,ఎం.కృష్ణయ్య,జే.విజేందర్ యాదవ్,జే.శ్రీను,పవన్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# “పూటకో రంగు”మార్చే రాజకీయ ఊసరవెల్లి

## పీర్జాదిగూడ శంకర్ నగర్ పెద్ద చెరువును మింగేసిన కబ్జా రాక్షసుడు



**ఉప్పల్,సెప్టెంబర్4,ప్రజాజ్యోతి:** చెరువు కబ్జా కోసం కండువాలు మారుస్తున్న దొంగ నేత నగ్న స్వరూపం ,కూల్చాల్సింది కబ్జాలను. నింపుతున్నది జేబులను,రెవెన్యూ అధికారి ఆమ్యామ్యాల నీడలో ఎగబడ్డ అక్రమ నిర్మాణాలు,పూర్తి నీటిమట్టం పరిధిలోనే దందా.లంచాల కక్కుర్తికి చెరువు బలి, హైడ్రానే బురిడీ కొట్టించిన రాజకీయ ఖాదీ ఆక్రమణ దారుడికి రక్షణ కవచంగా మారిన ఓ రెవెన్యూ అధికారి,అధికార పార్టీ కండువా కప్పుకుంటే చెరువులు సొంతమైపోతాయా?దొంగ నేత రెవెన్యూ అధికారి కుమ్మక్కుపై ఏసీబీ కన్ను,మూడు నెలలైనా ముగియని ఐవాష్ డ్రామా.గడువుల పేరు తో కాలయాపన చేస్తుండటం వెనుక మతలబేంటి? గోడమీది పిల్లి రాజకీయం.కబ్జాలకు రక్షణ కవచం అధికారం లో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవడం ఆ రాజకీయ అధికార ముసుగు లో పీర్జాదిగూడ శంకర్ నగర్ లోని పెద్ద చెరువును ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జా చేయడం పూటకో రంగు మార్చే ఓ ఊసరవెల్లి నేతకు అలవాటుగా మారింది.గతంలో బీఆర్ఎస్ హయాంలో పెత్తనం చెలాయించి పీర్జాదిగూడ శంకర్ నగర్ పెద్ద చెరువు భూములను ఆక్రమించిన ఆ నేత,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏమాత్రం సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు స్వార్థ రాజకీయం కోసం సిద్ధాంతాలను కాలరాసి,నేడు కాంగ్రెస్ నాయకుడిగా చలామణి అవుతూ తన అక్రమ నిర్మాణాలకు రక్షణ పొందుతూ రాజభోగాలు అనుభవిస్తున్నారు. ప్రజాసేవ ముసుగులో చెరువులను మింగేస్తున్న ఈ దొంగ నేతకు ఓ రెవెన్యూ అధికారి నిబంధన లన్నీ పక్కనబెట్టి మరీ గుడ్డిగా ఆశీస్సులు అందిస్తుండడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది కూల్చాల్సింది కబ్జాలనునింపుతున్నది జేబులను,పీర్జాదిగూడ శంకర్ నగర్ పెద్ద చెరువు పూర్తి నీటిమట్టం (ఎఫ్టీఎల్),బఫర్ జోన్ పరిధిలోని విలువైన భూములను రియల్ ఎస్టేట్ దందాకు వేదికగా మారుస్తున్న ఈ కబ్జాదారుడికి సదరు రెవెన్యూ అధికారి ప్రత్యేక రక్షణ కవచంగా మారారు.కూల్చాల్సింది కబ్జాలను అయితే,సదరు రెవెన్యూ అధికారి మాత్రం తన జేబులను నింపుకుంటూ ఆక్రమదారుడికి వత్తాసు పలుకు తున్నారనే విమర్శలు వ్యక్తమవు తున్నాయి.పార్టీ మారిన ఆ నేత నుంచి ఓ రెవెన్యూ అధికారి ఆమ్యామ్యాలు,లంచాలు పుచ్చుకుని ప్రభుత్వ భూమి అని తెలిసినా కబ్జారాయుడి వైపే నిలబడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి రెవెన్యూ అధికారి ఆమ్యామ్యాల నీడలోనే ఈ అక్రమ నిర్మాణాలు ఎగబడ్డాయని ఆయన ఇచ్చిన ధైర్యంతో చట్టాన్ని బొటనవేలి కింద తొక్కుతూ ఆ నేత చెరువు లోపలికి చొచ్చుకెళ్లి ఏకంగా నిర్మాణాలను పూర్తి చేసేశారు హైడ్రానూ బురిడీ కొట్టించిన ఐవాష్ నాటకంహైడ్రా యంత్రాంగం నగరమంతటా అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడుతున్నామని చెబుతున్నప్పటికీ,పీర్జాదిగూడ శంకర్ నగర్ పెద్ద చెరువు వద్ద మాత్రం ఆ గర్జన వినిపించడం లేదు.కబ్జాదారుడు అధికార పార్టీ నేత కావడం,ఓ రెవెన్యూ అధికారి వెనకుండి నడిపిస్తుండడంతో హైడ్రా అధికారులను కూడా బురిడీ కొట్టించేలా కుట్ర పన్నారు.గతంలో ఈ అక్రమ కట్టడాలపై పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో అధికారులు హడావుడిగా వచ్చి కేవలం ప్రహరీ గోడలను మాత్రమే కూల్చివేసి చేతులుదులుపుకున్నారు.పూర్తిస్థాయి నిర్మాణాలను కూల్చకుండా ఆ రెవెన్యూ అధికారే అడ్డుపడినట్లు సమాచారం.”కొద్దిగా సమయం ఇస్తే పూర్తిస్థాయిలో నేలమట్టం చేస్తాం” అని అధికారులు చెప్పి నేటికి మూడు నెలలు గడుస్తున్నా,ఆ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.ఈ ఐవాష్ ప్రహరీ కూల్చివేతలు కాలయాపన నాటకాల వెనుక భారీ ఆర్థిక లావాదేవీలు నడిచాయనే ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఏసీబీ రంగాంలోకి దిగాల్సిందే..ప్రజా సంఘాల నిరసన గళంఅధికార పార్టీ కండువా కప్పుకుంటే చాలు చెరువులను మింగేసినా అడిగే నాథుడు ఉండడనే ధీమాలో ఉన్న ఆ నేతకు,అతనికి అండగా నిలిచిన రెవెన్యూ అధికారికి ప్రజా ఆగ్రహం తప్పదు.ఈ అక్రమ సామ్రాజ్యానికి సూత్రధారి అయిన దొంగ నేత,పాత్రధారిగా మారిన రెవెన్యూ అధికారిల గుట్టు రట్టు చేయాలంటే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు వెంటనే రంగాం లోకి దిగాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం,ఏసీబీ అధికారులు ఈ వ్యవహారంలో నేరుగా జోక్యం చేసుకుని శంకర్ నగర్ పెద్ద చెరువును మింగేసిన ఆ కబ్జాదొంగ నేతతో పాటు,అతని నుండి భారీగా ముడుపులు తిని సహకరించిన ఆ రెవెన్యూ అధికారిపై వస్తున్న ఆరోపణ లను విచారణ జరపాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి.

# వెయ్యి రోజుల ప్రజా పాలన సంబురాలు

## మూడుచింతలపల్లి లో భారీ బైక్ ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



**శామీర్ పేట్ సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి)** 1000 రోజుల ప్రజా పాలన – ప్రజా సంక్షేమ దినోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించి, మున్సిపాలిటీలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 75 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పథకం పారదర్శకంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరుతోందని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. గత పాలనలో మాదిరిగా ఫామ్ హౌస్ పాలన కాదు, ఇది ప్రజల గడప వద్ద పాలనన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నమన్నారు. ప్రతిపక్షాలు ఫామ్ హౌస్ లో నిద్రపోతున్నా రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. తెలంగాణ ప్రజలు మాత్రం ప్రజా పాలనను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో మూడుచింతలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు పాపిరెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం,ఇర్రి రవీందర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, రామిడి శశిధర్ రెడ్డి, బాలకృష్ణ చారి, గుర్రం బస్వా రెడ్డి, జెర్రిపోతుల నర్సిములు,మర్యాల వీరేశం గుప్తా, కీసరి నర్సిములు , తుంకి వెంకటేష్ కటికల గోపి,ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ర్యాకల శ్రీకాంత్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: బీఆర్ఎస్ నేతలు

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం: బీఆర్ఎస్ నేతల విమర్శలు

## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి: బీఆర్ఎస్ ధ్వజం

## ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం: బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

## ఎన్నికల హామీలను గాలికొదిలారు.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మండిపాటు

## మహిళలతో వంటావార్పు.. మొయినాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆందోళన





**మొయినాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిరసనలు మూడో రోజుకు చేరుకున్నాయి. మొయినాబాద్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై వంటలు చేస్తూ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో చౌరస్తాలో నిరసన వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని, ప్రజలను మోసం చేస్తున్న దగా ప్రభుత్వమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం విజయాలను చెప్పుకోవడం కంటే ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాలని అన్నారు. కొంపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు,



# పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు సాధించిన హర్షిత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** పేదరికాన్ని జయించి తలకొండపల్లి దళిత విద్యార్థిని పెరుమాండ్ల హర్షిత ఎంబీబీఎస్ సీటు సాధించి మండలానికే ఆదర్శంగా నిలిచింది.మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల రాజేందర్ జ్యోతి దంపతులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.అయినా పిల్లల చదువు విషయంలో రాజీ పడకుండా వారి కుమార్తె హర్షిత 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇబ్రహీంపట్నంలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివింది.ప్రభుత్వ విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని నిరూపించింది.చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివి నీట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో శుక్రవారం వెలువడిన ఫలితాలలో 4005 ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచింది.దీంతో మొయినాబాద్ లోని భాస్కర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది.పేద కుటుంబం నుంచి వచ్చి అంబేద్కర్ ఆశయాలతో,ప్రభుత్వ విద్యతో తమ కూతురు డాక్టర్ సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని,ఇది తమ కుటుంబానికే కాకుండా దళిత సమాజానికే గర్వకారణమని తల్లిదండ్రులు రాజేందర్ జ్యోతి తెలిపారు.హర్షిత సాధించిన విజయంపై మండల ప్రజలు,యువత, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# సంగాయపల్లిలో ఘనంగా పోచమ్మ,మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు





**తలకొండపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల సంగాయపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి,మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఏటా భాద్రపద మాసంలో గ్రామ ఆచారం ప్రకారం గ్రామ పెద్దలు,యువకులు కలిసి ఈ బోనాల పండుగను నిర్వహిస్తారు.ఈ ఏడాది కూడా మహిళలు పసుపు,కుంకుమలతో బోనాలను తీసుకురాగా,డప్పు చప్పుళ్లు,కోలాహలం నడుమ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి రాంపూర్ గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్కాల అనంత నరసింహులు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ,మైసమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని,ప్రజలందరూ సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు.అనంతరం గ్రామ పెద్దలు, యువకులు నరసింహులు గౌడ్ ను శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పబ్బ రమేష్,నాయకులు జనార్దన్ రెడ్డి,కేశవులు,పబ్బ మహేందర్,వెంకటయ్య, చెన్నకేశవులు,చందు,రవి,శీను,నరసింహులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



**శామీర్ పేట్ , సెప్టెంబర్ 4 ( ప్రజాజ్యోతి)** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో శుక్రవారం వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆయా గ్రామాల్లో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ళ ముందు శ్రీకృష్ణుని పాద ముద్రలను వేసుకున్నారు. చిన్నారులకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి ఆనందోత్సవాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు.

# తలకొండపల్లిలో కిలో 245 గ్రాముల గంజాయి పట్టివేత..ఒకరు అరెస్ట్





**తలకొండపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి బస్టాండ్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో తలకొండపల్లి ఎస్ఐ కె.శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఒక వ్యక్తి చేతిలో కవర్,మరో చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని అనుమానాస్పదంగా నడుచుకుంటూ రావడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు.అతడి వద్ద 1 కిలో 245 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అతడు హైదరాబాద్ మంగళ్ హాట్ కు చెందిన రాజన్ సింగ్ (47) గా గుర్తించారు.నిందితుడి నుంచి గంజాయితో పాటు సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ జానకిరామ్ రెడ్డి తెలిపారు.విచారణలో దూల్ పేట్ కు చెందిన అంగోరి భాయ్ వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు రాజన్ సింగ్ తెలిపాడు.ఈ విషయంలో రాజన్ సింగ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ హిమవంతరావు,కానిస్టేబుళ్లు బి.జాషువా,రమేష్,కురుమయ్య,భాను ప్రకాష్,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.